# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 164, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 21 - ఆగష్టు - 2024

# పంచాయతీ మంత్రిగా పవన్ కొత్త రికార్డు !



## ఎవరి శైలి వారిది. ఎవరి ఆలోచనలు వారివి




అమరావతి : ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో ఎంతో మంది పంచాయతీ రాజ్ శాఖకు మంత్రులుగా పనిచేశారు. ఈ శాఖకు తలపండిన వారు అనుభవం నిండిన వారు ఎందరో వచ్చారు. ఎవరి శైలి వారిది. ఎవరి ఆలోచనలు వారివి. అందరూ తమ వంతుగా ఈ శాఖ కోసం పనిచేశారు. పంచాయతీ రాజ్ శాఖ మిగతా..2లో

అలా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులకు అమోదం తెలపడం అంటే పెద్ద ఎత్తున గ్రామాలలో ఉపాధిని అందించడమే కాదు, అదే విధంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అన్నమాట. నిజంగా ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయంగా చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ దీనిని ప్రతిష్టగానే తీసుకున్నారు.

వివరాలు 2లో..


- ఏపీలో ఎంతో మంది పంచాయతీ రాజ్ శాఖకు మంత్రులుగా పనిచేశారు
- గత రెండు నెలలుగా ఆయన కేవలం తన శాఖ మీదనే పూర్తి దృష్టి పెట్టారు పవన్
- ఏరి కోరి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖను తీసుకున్నారు
- గ్రామీణ ప్రాంతం దేశంలోనూ రాష్ట్రాలలోనూ ఎక్కువ
- ప్రతీ గ్రామంలో గ్రామసభ గురించి ముందుగానే దండోరా వేసి ప్రజలకు తెలపాలని అధికారులను ఆదేశించారు
- గ్రామసభల్లో ప్రజలు, అధికారులు మనస్ఫూర్తిగా పాల్గొనాలని పవన్ కళ్యాణ్ పిలుపు

## కవిత బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయని ఈడీ... బీఆర్ఎస్ నేత ఆగ్రహం



- ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విచారణ ఈ నెల 27కు వాయిదా
- కవితను అకారణంగా జైల్లోనే ఉంచుతున్నారని ప్రశాంత్ రెడ్డి మండిపాటు
- ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్య

## టీడీపీ సభ్యులు సోషల్ మీడియాలో మారుపేర్లతో చెలరేగిపోతున్నారు



- మారుపేర్లతో వైసీపీ నేతలపై అసభ్య పోస్టులు పెడుతున్నారన్న విజయసాయి
- టీడీపీ ఉన్మాదుల అరాచకాలు బాగా పెరిగిపోతున్నాయని ఆగ్రహం
- మారుపేర్లతో చలామణీ అయ్యేవాళ్లు చచ్చిన వాళ్ల కిందే లెక్క అని ఘాటు వ్యాఖ్యలు

అమరావతి: టీడీపీ సభ్యులు సోషల్ మీడియాలో చెలరేగిపోతున్నారని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

## ఆత్మహత్య అని ఎలా చెప్పారు?.. కోల్ కతా వైద్యురాలి హత్యాచారంపై సుప్రీంకోర్టు

ఆసుపత్రి సిబ్బంది, పోలీసుల తీరుపై మండిపడ్డ కోర్టు

ఎఫ్ఐఆర్ నమోదులో అంత జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్న

బాధితురాలి పేరు, ఫొటో ప్రచురించడంపై మీడియా సంస్థలపై ఆగ్రహం



వివరాలు 2లో..

ఢిల్లీ : కోల్ కతా ఆర్జీ కర్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారం ఘటనలో ఆసుపత్రి సిబ్బందితో మిగతా..2లో

## ఇండియన్ ఎయిర్ పోర్టులు, సరిహద్దుల్లో ఎంపాక్స్ అలర్ట్

విదేశాల్లో కేసులు పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు

ఢిల్లీలో మూడు ఆసుపత్రులలో ఏర్పాట్లు

దేశవ్యాప్తంగా 32 ల్యాబ్ లలో మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షలు



వివరాలు 2లో..

ఢిల్లీ: విదేశాలలో మంకీపాక్స్ కేసులు వేగంగా పెరుగుతుండడం, పొరుగున ఉన్న మిగతా..2లో

## రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ మరో కీలక నిర్ణయం.. బీఆర్ఎస్‌కు మరో షాక్ తప్పదా?



ప్రజలకు ఓ స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ కీలక నిర్ణయం తీసుకున్నది

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన రుణమాఫీ వివరాలను స్పష్టంగా ప్రజల ముందు పెట్టనున్నారు

హైదరాబాద్ : రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరకాటంలో పెట్టేందుకు కాంగ్రెస్ సరికొత్త మిగతా..2లో

# టచ్ చేస్తే వీపు చింతపండే - రేవంత్ మాస్ వార్నింగ్..!!

రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపాటు!

అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని విమర్శ

అనవసర ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరిక

డిసెంబర్ 9 లోపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ





అమరావతి: ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేసారు. బీఆర్ఎస్ నేతలు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...



2లో

హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

సచివాలయంలో సమీక్ష సమావేశం

పంచాయతీలకు స్వాతంత్ర్య, గణతంత్ర

దినోత్సవ వ్యయం పెంపు

గ్రామీణ పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్

ఈ నెల 23న గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు సీఎంకు వివరించిన పవన్

## జగన్ కు ఇదే నా ఛాలెంజ్: బుద్దా వెంకన్న



2లో

- వైసీపీ హయాంలో అన్ని శాఖల్లో అవినీతి జరిగిందన్న బుద్దా వెంకన్న
- తప్పులు బయటపడతాయనే భయంతో ఫైళ్ల తగులబెడుతున్నారని మండిపాటు
- జగన్ కు భయపడి పెట్టుబడిదారులు ఏపీకి రాలేదని వ్యాఖ్య

అమరావతి : వైసీపీ హయాంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి జరిగిందని టీడీపీ నేత బుద్దా వెంకన్న విమర్శించారు.

## రుణమాఫీ విషయంలో ఆందోళన వద్దు



రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపాటు

రూ.2 లక్షల లోపు రుణాలు పొందిన వారికి మాఫీ జరుగుతుందని హామీ

కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్న మంత్రి

హైదరాబాద్ : రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మిగతా..2లో

## వైద్యుల రక్షణ కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్: సుప్రీంకోర్టు



ఆర్జీ కర్ వైద్యురాలి హత్యాచారం కేసు విచారణలో భాగంగా ఏర్పాటు చేసిన సీజేఐ ధర్మాసనం

మూడు వారాల్లో మధ్యంతర నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సుప్రీం బెంచ్

శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఇబ్బంది పెట్టొద్దంటూ బెంగాల్ ప్రభుత్వానికి సూచన

ఢిల్లీ : దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో వైద్యుల రక్షణ ఏర్పాట్లను పరిశీలించేందుకు మిగతా..2లో

# కేసీఆర్ ఇమేజ్ ను మొత్తంగా దెబ్బ తీసిన హైడ్రా

- ప్రతి దానిని కబ్జా చేసేసే కబ్జాగాళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే హైదరాబాద్
- లెక్కలు తేల్చేలా హైడ్రా అనే వ్యవస్థను తీసుకొచ్చిన రేవంత్ సర్కారు
- అందుకు భిన్నంగా రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన ఎనిమిది నెలల్లోనే తన యాక్షన్ ప్లాన్ ను అమలు



వివరాలు 2లో..

హైదరాబాద్ : : మాటలు కాదు కేవలం యాక్షన్ అన్నట్లుగా వ్యవహరిస్తే ఎలా ఉంటుంది? దశాబ్దాల తరబడి అక్రమ నిర్మాణాలతో చెరువులు.. కుంటలు.. అది ఇది అన్న తేడా లేకుండా ప్రతి దానిని కబ్జా చేసేసే కబ్జాగాళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే హైదరాబాద్ మహానగరంలో.. ఇప్పుడు అలాంటి వారి లెక్కలు తేల్చేలా హైడ్రా అనే వ్యవస్థను తీసుకొచ్చిన రేవంత్ సర్కారు.. అక్రమార్కులకు చుక్కలు చూపిస్తోంది.

# విత బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయని ఈడీ... బీఆర్ఎస్ నేత ఆగ్రహం

ఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలుకు మరికొంత సమయం కోరిన ఈడీపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కవిత బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా, సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈడీ మరికొంత సమయం కోరడంతో న్యాయస్థానం విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఈ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కవితను అకారణంగా ఐదు నెలలుగా జైల్లోనే ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా పడిన నేపథ్యంలో ఆ రోజున కవితకు తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, కవిత బెయిల్ పిటిషన్‌పై శుక్రవారంలోగా కౌంటర్ దాఖలు చేయలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఈడీ, సీబీఐ కౌంటర్లపై రీజాయిండర్ వేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తరపు న్యాయవాదులు వెల్లడించారు.

# టీడీపీ సభ్యులు సోషల్ మీడియాలో మారుపేర్లతో చెలరేగిపోతున్నారు

మొదటి పేజి తరువాయి

టీడీపీ సభ్యులు మారుపేర్లతో తమ ప్రత్యర్థులైన వైసీపీ నాయకులపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, ఇటువంటి ఉన్మాదుల అరాచకాలు ఇటీవల బాగా పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. తన కులం వేరు, తల్లిదండ్రులు పెట్టిన పేరు వేరు అయినా... ఇతర కులాల పేర్లను తగిలించుకుని... కులపిచ్చి, డబ్బు ఆశతో దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విజయసాయిరెడ్డి విమర్శించారు. "సాధారణంగా పేర్లను మార్చుకునేది ఎవరు? నేరస్తులు, ఉగ్రవాదులు తప్పుడు పేర్లతో చలామణీ అవడం చూస్తుంటాం. కులోన్మాదం, పచ్చ కామెర్లు సోకిన కొందరు టీడీపీ కోసం పేర్ల చివరన రెడ్డి, యాదవ్, గౌడ్ అని పెట్టుకుని... వారి యజమానులు చెప్పిన వారిపై అదే పనిగా బురద చల్లుతున్నారు. తల్లిదండ్రులు పెట్టిన పేరుకు బదులుగా మరో పేరుతో చలామణీ అవడం అంటే చచ్చిపోయిన వాళ్ల కింద లెక్క అని అర్థం చేసుకుంటే మంచిది" అని విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు.

## రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ మరో కీలక నిర్ణయం.. బీఆర్ఎస్‌కు మరో షాక్ తప్పదా?

మొదటి పేజి తరువాయి

గత కొన్ని రోజుల నుంచి రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లీడర్ల మధ్య విమర్శలు, కౌంటర్లు కొనసాగుతున్నాయి. ఇరు పార్టీలకు చెందిన నేతలు ప్రెస్ మీట్లు, మీటింగ్‌లు, సోషల్ మీడియాల్లో పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. దీంతో ప్రజలకు ఓ స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ కీలక నిర్ణయం తీసుకున్నది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన రుణమాఫీ వివరాలను స్పష్టంగా ప్రజల ముందు పెట్టనున్నారు. 8 కాలమ్స్‌లో రెండు ప్రభుత్వాల హయంలో జరిగిన స్కీమ్ అమలు తీరును వివరించనున్నారు. మార్కెట్లు, మండలకేంద్రాలు, రైతు వేదికల్లో ప్రదర్శించనున్నారు. జిల్లా కేంద్రాలలోని వివిధ కూడళ్ల వద్ద భారీ స్థాయిలో ఫ్లెక్సీల ఏర్పాటుకూ ప్రణాళిక తయారు చేస్తున్నారు. టీపీసీసీ ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, అన్ని జిల్లాల డీసీసీలకు ఆదేశాలు జారీ చేయనున్నది.

హస్తం పార్టీ సర్కారు రుణమాఫీ చేసిందిలా..

ఈ ఏడాది జూలై 15న రుణమాఫీకి జీవో రిలీజ్ చేసిన కాంగ్రెస్ సర్కారు ఏకకాలంలోనే రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేసింది. రూ.17,933.19 కోట్లతో 22,37,848 లబ్ధిదారులకు రుణమాఫీ జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది. పవర్‌లోకి వచ్చిన 8 నెలల్లోనే మొదటి పంటకాలంలో ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లతో రుణామాఫీ చేశామని, బడ్జెట్‌లో రూ.31 వేల కోట్లు పొందుపరిచామని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంటున్నది.

బీఆర్ఎస్ హయంలో ఇలా...

బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీకి 2014 ఆగస్టు 13న, 2020 మార్చి 17న జీవోలు విడుదల చేసింది. 2014 రుణమాఫీని నాలుగేండ్ల పాటు 4 వాయిదాలలో చేశారు. ఇందుకు వరుసగా 2014 నుంచి 2018 వరకు రూ.4,040 కోట్లు, రూ.4,040 కోట్లు, రూ.4,025 కోట్లు, రూ.4,038 కోట్లు చొప్పున విడుదల చేశారు. అయితే వీటి వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, అసలు అలాగే ఉండగా, వడ్డీకి సర్దుబాటు చేశారని కాంగ్రెస్ వివరిస్తున్నది. 2018లో రుణమాఫీని మూడేండ్ల పాటు కొనసాగించారు. 2014లో కేవలం వడ్డీ మాఫీ జరగగా, 2018లో అసలు కంటే వడ్డీకే సర్దుబాటు ఎక్కువగా జరిగిందని కాంగ్రెస్ ప్రచారం చేయనున్నది. 2014లో రూ.16,144 కోట్లు, 2018లో 11,910 కోట్లు చొప్పున మాత్రమే నిధులు కేటాయించారని కాంగ్రెస్ వెల్లడించనున్నది.

# జగన్ కు ఇదే నా ఛాలెంజ్: బుద్దా వెంకన్న

మొదటి పేజి తరువాయి

అప్పుడు తప్పులు చేశారని, ఇప్పుడు ఆ తప్పులు బయటకు వస్తాయనే భయంతో ఫైళ్లను తగులబెడుతున్నారని అన్నారు. వైసీపీ హయాంలో ఉన్న వారంతా దండుపాళ్యం బ్యాచ్ అని ఎద్దేవా చేశారు. జగన్ కు తాను ఛాలెంజ్ చేస్తున్నానని... ఒక్క శాఖలోనైనా అవినీతి జరగలేదని ఆయన చెప్పగలరా? అని సవాల్ విసురుతున్నానని చెప్పారు. వైసీపీ హయాంలో అడ్డగోలుగా నియామకాలు జరిగాయని, ఇష్టం వచ్చినట్టు కాంట్రాక్టులను కట్టబెట్టారని అన్నారు. వైసీపీ నేతలు, కొందరు అధికారులు కలిసి రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు దోచుకున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా తరలిపోయాయని, జగన్ కు భయపడి ఒక్క పెట్టుబడిదారుడు కూడా ఏపీకి రాలేదని అన్నారు.

# రుణమాఫీ విషయంలో ఆందోళన వద్దు

మొదటి పేజి తరువాయి

వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నంచి 2023 డిసెంబర్ 9 లోపు రూ.2 లక్షల రుణాలు పొందిన రైతులందరికీ తప్పకుండా మాఫీ జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర తమ ప్రభుత్వానిదే అన్నారు. పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 8 సీట్లు కూడా దాటలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా అక్కాచెల్లెళ్లు సంతోషంగా బస్సులో ప్రయాణించేందుకు ఆర్టీసీ సిబ్బంది ఎంతో కృషి చేసిందని ప్రశంసించారు. ఈ పండుగ రోజున దాదాపు రూ.15 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కానీ కూల్చివేస్తామని కేటీఆర్ మాట్లాడటం సరికాదన్నారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని సూచించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే వారిని వారే అవమానించుకున్నట్లు అవుతుందన్నారు.

## వైద్యుల రక్షణ కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్: సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి



టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇప్పటి వరకున్న చట్టాలు వైద్యుల రక్షణకు సరిపోవని వ్యాఖ్యానించింది. ఈమేరకు మంగళవారం ఆర్జీ కర్ ఆసుపత్రి ట్రెయినీ డాక్టర్ హత్యాచారం కేసు విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మరో దారుణం జరిగేంత వరకూ దేశం వేచి ఉండలేదని, డాక్టర్ల రక్షణకు సంబంధించి మరిన్ని ఏర్పాట్లు అవసరమని పేర్కొంది. అదేవిధంగా ఆర్జీ కర్ వైద్యురాలి హత్యాచారం ఘటనను పొలిటికల్ ఇష్యూగా చేయదల్చుకోలేదని సీజేఐ పేర్కొన్నారు. హత్యాచారం ఘటనకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసు బలగాలతో అణచివేసే ప్రయత్నం చేయొద్దంటూ పశ్చిమ బెంగాల్ సర్కారుకు సూచించింది. సీజేఐ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా సభ్యులుగా ఉన్నారు.

టాస్క్ ఫోర్స్ లో ఎవరెవరు ఉన్నారంటే..

ఆసుపత్రులలో వైద్యుల రక్షణ ఏర్పాట్ల పరిశీలనకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కు సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సరైన్ నేతృత్వం వహిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ఢిల్లీ ఎయిమ్స్ ప్రొఫెసర్ అనితా సక్సేనా, ముంబయి మెడికల్ కాలేజీ డీన్ ప్రొఫెసర్ పల్లవి సప్రే, ఎయిమ్స్ న్యూరాలజీ డాక్టర్ పద్మ శ్రీవాస్తవ ఈ టాస్క్ ఫోర్స్ లో సభ్యులుగా ఉంటారని అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ టాస్క్ ఫోర్స్ కు ఎక్స్ అఫీషియో మెంబర్లుగా కేంద్ర కేబినెట్ సెక్రెటరీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్ కమిషన్ చైర్ పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్ ఉంటారని సుప్రీం కోర్టు వెల్లడించింది. మూడు నెలల్లో మధ్యంతర నివేదిక అందజేయాలని టాస్క్ ఫోర్స్ ను ఆదేశించింది.

# పంచాయతీ మంత్రిగా పవన్ కొత్త రికార్డు !

మొదటి పేజి తరువాయి



ఈ శాఖకు తలపండిన వారు అనుభవం నిండిన వారు ఎందరో వచ్చారు. ఎవరి శైలి వారిది. ఎవరి ఆలోచనలు వారివి. అందరూ తమ వంతుగా ఈ శాఖ కోసం పనిచేశారు. పంచాయతీ రాజ్ శాఖ నిజానికి ఎంతో కీలకమైనది. గ్రామీణ ప్రాంతం దేశంలోనూ రాష్ట్రాలలోనూ ఎక్కువ. నూటికి డెబ్బై శాతం మందికి పని చేసే శాఖ ఇది. అందువల్లనే ఏరి కోరి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖను తీసుకున్నారు. గత రెండు నెలలుగా ఆయన కేవలం తన శాఖ మీదనే పూర్తి దృష్టి పెట్టారు. శాఖాపరంగా ఆయన పూర్తి అధ్యయనం చేస్తున్నారు. ఈ శాఖలో తన ముద్ర వేయాలని తపన పడుతున్నారు. ఆయన అందుకే మిగిలిన ఏ విషయాలు పట్టించుకోవడంలేదు. కేవలం శాఖాపరమైన రివ్యూస్ నే నిర్వహిస్తున్నారు. ఇపుడు పంచాయతీ రాజ్ శాఖలో పవన్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఎవరూ చేయని నిర్ణయం ఇది. ఒకేసారి రికార్డు స్థాయిలో గ్రామ సభలు వేలాదిగా నిర్వహించడం. ఇది నిజంగా ఒక సంచలనంగానే అంతా చూస్తున్నారు. దేశంలో కూడా ఎక్కడా ఇలా జరగలేదు. ఏపీలో ఈ నెల 23న ఏకంగా 13 వేల 326 గ్రమాలలో గ్రామ సభలు నిర్వహించడం అన్నది ఒక గ్రేట్ అచీవ్మెంట్ గానే చూడాలని అంటున్నారు. ఈ గ్రామ సభలు ఎందుకు అంటే ఆ ఉద్దేశ్యం కూడా గొప్పదే. గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇచ్చే పనులకు ఆమోదముద్ర వేయడం అన్న మాట. గ్రామాలలో ఉపాధి అవకాశాలు అందించే విధంగా ఈ గ్రామ సభలు ఉండబోతున్నాయి. ఒక ఏడాదిలో వంద రోజుల పాటు ఉపాధి పనుల కల్పన మీద అవగాహన పెంచడమే కాదు ఉపాధి హామీ పనులకు గ్రామ సభలలో ఆమోదముద్ర వేయడం. అలా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులకు అమోదం తెలపడం అంటే పెద్ద ఎత్తున గ్రామాలలో ఉపాధిని అందించడమే కాదు, అదే విధంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అన్నమాట. నిజంగా ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయంగా చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ దీనిని ప్రతిష్టగానే తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ఉప ముఖ్యమంత్రి హోదాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష వివరాలపై ఆయన స్పందిస్తూ ఇవేలాది గ్రామ సభలు నిర్వహణ అన్నది విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ గ్రామంలో గ్రామసభ గురించి ముందుగానే దండోరా వేసి ప్రజలకు తెలపాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఉపాధి పనుల కల్పనపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామసభల్లో ప్రజలు, అధికారులు మనస్ఫూర్తిగా పాల్గొనాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు భాగస్వాములు కావాలని సూచించారు. ఉపాధి హామీ పనుల నాణ్యత విషయంలో రాజీపడవద్దని స్పష్టం చేశారు. మొత్తానికి చూస్తే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పంచాయతీ రాజ్ శాఖలో ఈ నెల 23న అతి పెద్ద గ్రామోదయానికి నాంది ప్రస్తావన చేయనున్నారు అని అంటున్నారు.


# టచ్ చేస్తే వీపు చింతపండే - రేవంత్ మాస్ వార్నింగ్..!!

మొదటి పేజి తరువాయి

రాజీవ్ జయంతి వేళ ఆయన విగ్రహం ఏర్పాటు పైన బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యల పైన సీరియస్ గా స్పందించారు. రాజీవ్ కు నివాళి అర్పించిన రేవంత్ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా బలుపు తగ్గలేదని వ్యాఖ్యానించారు. రాజీవ్ విగ్రహం ఎప్పుడు ముడతారో చెబితే జగ్గన్నను పంపిస్తామని హెచ్చరించారు.

రేవంత్ సవాల్

ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండని రేవంత్ సవాల్ చేసారు. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదని పేర్కొన్నారు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని చెప్పారు. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారని మండిపడ్డారు. వారి బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. వాళ్ల అయ్య విగ్రహం



ఆ విగ్రహం తొలగిస్తాం.. ఎయిర్‌పోర్టు పేరు మార్చుతాం.. కేటీఆర్ కీలక ప్రకటన

పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుంటున్నారన్నారు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు.. విగ్రహాన్ని పెట్టేదెప్పుడని రేవంత్ వ్యాఖ్యానించారు.

**అధికారం రాదు**

ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారని రేవంత్ మండిపడ్డారు. అధికారంలోకి వస్తే అని మాట్లాడు తున్నారని..మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితమని రేవంత్ జోస్యం చెప్పారు. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత తమదేనని రేవంత్ హామీ ఇచ్చారు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు.

గుర్తు రాలేదా

కలలో కూడా వీళ్లకు అధికారం రాదన్నారు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. దేశ యువతకి రాజీవ్ గాంధీ స్ఫూర్తిగా రేవంత్ పేర్కొన్నారు. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం రాజీవ్ గాంధీ అన్నారు. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది రాజీవ్ గాంధీనేని చెప్పుకొచ్చారు. టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని రేవంత్ నివాళి అర్పించారు. దేశ సమగ్రత కోసం రాజీవ్ ప్రాణత్యాగం చేశారని రేవంత్ కొనియాడారు.

## ఆత్మహత్య అని ఎలా చెప్పారు?.. కోల్ కతా వైద్యురాలి హత్యాచారంపై సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

ఆసుపత్రి సిబ్బందితో పాటు పోలీసులు, బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతదేహం పడి ఉన్న తీరును చూశాక అది ఆత్మహత్యని ఎలా భావించారని వైద్య సిబ్బందిని ప్రశ్నించింది. డాక్టర్ ఆత్మహత్య చేసుకుందని బాధితురాలి కుటుంబానికి చెప్పడం వెనక కారణమేంటని నిలదీసింది. అదేవిధంగా ఈ దారుణం ఉదయం చోటుచేసుకోగా మధ్యాహ్నం 4 గంటలకు పోస్టుమార్టం పూర్తయిందని గుర్తుచేస్తూ.. ఎఫ్ఐఆర్ మాత్రం రాత్రి 11:45 గంటలకు నమోదు చేసినట్లు ఉందని వెల్లడించింది. అంత జాప్యం ఎందుకు జరిగిందని, అప్పటి వరకు ఏంచేస్తున్నారని పోలీసులను ప్రశ్నించింది. ఈ దారుణానికి సంబంధించిన వార్తలలో బాధిత డాక్టర్ పేరు, ఫొటోలను కొన్ని మీడియా సంస్థలు ప్రచురించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, కోల్ కతా వైద్యురాలి హత్యాచారం కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. మంగళవారం సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను మరో కాలేజీకి బదిలీ చేయడాన్ని తప్పుబట్టింది. ఈ హత్యాచారం కేసులో ప్రిన్సిపాల్ ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మరో కాలేజీకి ఆయనను ఎలా పంపించారని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ బెంచ్ ప్రశ్నించింది.

# కేసీఆర్ ఇమేజ్ ను మొత్తంగా దెబ్బ తీసిన హైడ్రా

మొదటి పేజి తరువాయి



దశాబ్దాల తరబడి అక్రమ నిర్మాణాలతో చెరువులు.. కుంటలు.. అది ఇది అన్న తేడా లేకుండా ప్రతి దానిని కబ్జా చేసేసే కబ్జాగాళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే హైదరాబాద్ మహానగరంలో.. ఇప్పుడు అలాంటి వారి లెక్కలు తేల్చేలా హైడ్రా అనే వ్యవస్థను తీసుకొచ్చిన రేవంత్ సర్కారు.. అక్రమార్కులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్ మహానగర నీటి వనరులుగా ఉండాల్సిన చెరువుల్ని కబ్జా చేసేసి.. వాటిని పూర్తిగా ధ్వంసం చేసిన వైనంపై గత ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవటానికి దమ్ము.. ధైర్యం సరిపోలేదు. అందుకు భిన్నంగా రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన ఎనిమిది నెలల్లోనే తన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయటమే కాదు.. ఊహించని సన్నివేశాలతో తన సత్తా చాటుతున్న రేవంత్.. సమ్ థింగ్ స్పెషల్ గా మారారు. తాను చెప్పే మాటలకు తగ్గట్లే చేతల్లో చేసి చూపిస్తున్న వైనం రేవంత్ కు సరికొత్త ఇమేజ్ ను తెచ్చి పెడుతోంది. హైడ్రా అనే వ్యవస్థను తెర మీదకు తీసుకురావటమే కాదు.. పేపర్ పులిగా కాకుండా అసలుసిసలు పులి అన్న రీతిలో వ్యవహరిస్తూ.. అక్రమ నిర్మాణాల్ని తుక్కుతుక్కుగా కొట్టేస్తున్న వైనం సంచలనంగా మారింది. హైడ్రా పని తీరుతో గులాబీ బాస్ కేసీఆర్ ఇమేజ్ ను దారుణంగా దెబ్బ తీసిందని చెబుతున్నారు. వేలాది పుస్తకాలు చదివిని మేధావిగా తనను తాను చెప్పుకునే కేసీఆర్.. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొత్తల్లో హైదరాబాద్ మహానగరం మీద రివ్యూ చేయటాన్ని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఉంది. వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ.. ప్రభుత్వ భూముల్ని.. స్థలాల్ని.. పార్కుల్ని.. రోడ్లను.. నాలాల్ని.. చెరువుల్ని.. కుంటల్ని ఇలా అన్నింటిని కబ్జా చేసేశారని.. వర్షం పడితే చాలు నగరం ఆగమాగం అవుతుందని.. అలాంటి వారి అంతు చూసేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందంటూ ఒక గంట పాటు విలేకరుల సమావేశంలో ఆగ్రహావేశాల్ని వ్యక్తం చేసిన కేసీఆర్.. తన పదేళ్ల పాలనలో హైదరాబాద్ మహానగర స్వరూపాన్ని కించిత్ మార్చింది లేదు. మాటలే తప్పించి చేతలు లేకపోవటం ఒక ఎత్తు.. పదేళ్ల పాలనలో మహానగరంలోని పలు చెరువుల్ని కబ్జా చేసేసి భారీ నిర్మాణాలు చేపట్టిన దుస్థితి నెలకొంది. అయినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకున్నది లేదు. ఇదిలా ఉంటే.. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత కబ్జాగాళ్లకు చుక్కలు చూపించే సరికొత్త వ్యవస్థను హైడ్రా పేరుతో ఏర్పాటు చేయటమే కాదు.. కబ్జాగాళ్ల భరతం పట్టేందుకు గత ప్రభుత్వాలు ఎక్కడైతే తప్పులు చేశాయో.. వాటి లెక్కల్ని సరి చేసేలా వ్యవహరిస్తున్నారు. పెద్ద మాటల హడావుడి లేకుండా.. చేతల్లో ఇంతలా చేస్తున్న రేవంత్ సర్కారు తీరుతో కేసీఆర్ ఇమేజ్ భారీగా డ్యామేజ్ అవుతున్నట్లుగా చెబుతున్నారు.


# ఇండియన్ ఎయిర్ పోర్టులు, సరిహద్దుల్లో ఎంపాక్స్ అలర్ట్

మొదటి పేజి తరువాయి

పొరుగున ఉన్న పాకిస్థాన్ లోనూ పలువురికి వైరస్ సోకడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎయిర్ పోర్టులు, దేశ సరిహద్దుల వద్ద అలర్ట్ ప్రకటించింది. వైరస్ మన దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. విదేశాల నుంచి వచ్చే వారిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపిస్తే వెంటనే క్వారెంటైన్ చేయాలని పేర్కొంది. ఈమేరకు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్, సఫ్దర్ జంగ్ హాస్పిటల్, లేడీ హార్డింగ్ హాస్పిటల్ లో మంకీపాక్స్ బాధితుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. బాధితులను క్వారెంటైన్ చేయడానికి, చికిత్స సదుపాయాలకు ఏర్పాటు చేసింది. అదేవిధంగా వైరస్ నిర్ధారణ పరీక్షల కోసం దేశవ్యాప్తంగా 32 ల్యాబ్ లలో అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది. 2022 నుంచి నేటి వరకు మన దేశంలో 30 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే, తాజాగా విదేశాలలో విస్తరిస్తున్న వేరియంట్ కేసులు మాత్రం ఇప్పటి వరకూ నమోదు కాలేదు. దీంతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది. వైరస్ బాధితులను గుర్తించిన సందర్భాలలో చికిత్స కోసం ఆసుపత్రులలో ఏర్పాట్లు చేయాలని సూచించింది. కాగా, తొలినాళ్లలో ఆఫ్రికా ఖండానికే పరిమితమైన మంకీపాక్స్ వైరస్ తాజాగా ప్రపంచంలోని పలు దేశాలకు విస్తరించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) వెల్లడించింది. వైరస్ లో జన్యుపరివర్తనాల కారణంగా చాలా మార్పులు చోటుచేసుకున్నాయని, దీంతో వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని తెలిపింది. మంకీపాక్స్ ను గ్లోబల్ పాండెమిక్ గా ప్రకటిస్తూ ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసింది.

## పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష...

అమరావతి : సీఎం చంద్రబాబు నేడు పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలకు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వ్యయం పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. వేడుకల వ్యయాన్ని రూ.10 వేల నుంచి 25 వేలకు పెంచినట్టు సమీక్షలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో



పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువచ్చారు. మొబైల్ యాప్ రూపొందించి, గ్రామీణ పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్టు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత నిబంధన ఎత్తివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వెల్లడించారు. దీనిపై కేబినెట్ లో చట్ట సవరణ బిల్లు కూడా ఆమోదించినట్టు తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవ వేతనం పెంపు అంశం కూడా నేటి సమీక్ష సమావేశంలో చర్చకు వచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ఇక, ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబుకు వివరించారు. 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

## జగన్ కొంత కాలం నోరు తెరవకపోవడమే మంచిది: గొట్టిపాటి రవికుమార్

అమరావతి: వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత కూడా వైసీపీ అధినేత జగన్ కు లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు గెజిట్ నోటిఫికేషన్ రాకుండా అడ్డుకున్నది జగనేనని విమర్శించారు. గతంలో చంద్రబాబు సూచనతో ప్రకాశం జిల్లా నేతలు అందరం ఢిల్లీకి వెళ్లామని... ప్రాజెక్టు కోసం అప్పటి కేంద్ర మంత్రిని కలిశామని చెప్పారు. అయితే అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో జగన్ కుమ్మక్కై రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని వ్యవస్థలను ఐదేళ్ల పాటు నాశనం చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు పోయి మూడేళ్లైనా దాన్ని పెట్టలేని దుస్థితిలో గత వైసీపీ ప్రభుత్వం ఉందని గొట్టిపాటి ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని, పులిచింతల గేటు కొట్టుకుపోయిందని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన ఇసుక దోపిడీతో ప్రాజెక్టుల భద్రతకు ముప్పు వాటిల్లిందని అన్నారు. జగన్ కొంత కాలం పాటు నోరు తెరవకపోవడమే మంచిదని, లేకపోతే ప్రజలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు.

# దేశపాత్రునిపాలెం సాయి నగర్ కాలనీలో తూతూ మంత్రంగా అక్రమ షెడ్డులు తొలగింపు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన దేశపాత్రునిపాలెం అక్రమ నిర్మాణ షెడ్ల సమాచారం మేరకు సిబ్బందిని పంపించిన కమిషనర్ తూతు మంత్రంగా తొలగిస్తున్నారు జీవీఎంసీ సిబ్బంది.ప్లానింగ్ సెక్రటరీప్రభుత్వ నెలవారి జీతాలు సరిపోక ప్రభుత్వాన్ని తప్పు తోవ పట్టించి ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారు. ముడుపులతో నిండిపోతున్న ప్లానింగ్ సెక్రటరీ కనీసం ఉద్యోగం మీద కూడా భయం లేకుండా కొనసాగుతున్నాడు. ప్లానింగ్ సెక్రటరీ కళ్ళముందే ఇంత అన్యాయం జరిగినా సరే పట్టించుకోలేని వైనంపై పత్రిక విలేఖరులు వివరణ అడిగిన తప్పించుకుంటూ కట్టు కథలు చెబుతున్నారు. ఈ అక్రమ్ షెడ్ లు వెనకాల రాజకీయం బలం ఉందని సమాచారం. కొంతమంది ప్రశ్నించిన వారికి తాయిలాలు ముట్టచెబుతూ ముందుకు సాగుతున్నారు. ప్లానింగ్ సెక్రటరీ అసలు నాకేం భయం లేదని ప్రోత్సహిస్తున్న ప్లానింగ్ సెక్రటరీ కనీసం ఉద్యోగం మీద కూడా శ్రద్ధ ఉందో లేదో గాని కబ్జా వెనకాల మాత్రం పూర్తిగా నిండిపోతున్నారు. ప్లానింగ్ సెక్రటరీ హెూరాహెూరీగా నిర్మాణం జరుగుతున్న సరే కనీసం అధికారికి తెలియపరచడం కూడా లేదు. ఆపడం లేదు. ఎందుకంటే రావాల్సినవి వచ్చేసాయి. అందుకే పూర్తిగా భయం పోయింది.



కొంతమంది పత్రిక సోదరులు వార్తలు రాసిన జీవీఎంసీ కమిషనర్ కుర్చీ దిగలేని వైనం చోటుచేసుకుంది. ఈ విషయం పై కమిషనర్ కూడా పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలకు దారితీస్తోంది. దేశపాత్రునిపాలెంలోపరవాడ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో సాయినగర్ కాలనిని ఆనుకోని సర్వేనెంబర్ 98/12 లో నాలుగు షెడ్ల నిర్మాణాలు. జరిగాయి. పత్రికలో కథనాలు వచ్చిన సరే ప్లానింగ్ సెక్రటరీ జీవీఎంసీ సిబ్బంది తూతూ మంత్రంగా తొలగింపు చేశారు. అసలు దీని వెనకాల కథేంటి వీటికి ఈ నిర్మాణాలకు అనుతులు కూడా లేవు. పైగా ఇది ప్రభుత్వ భూమిగా వెబ్ ల్యాండ్లో చూపిస్తుంది. రెవెన్యూ అధికారులు ఎందుకు ముందుకు రావడం లేదని ఆలోచన పడ్డారు ప్రజలు. ప్లానింగ్ సెక్రటరీ పై రెవెన్యూ వారిపై తక్షణమే విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించాలని ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి.

# జాయింట్ కలెక్టర్ ను కలిసిన డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎస్. చినరాముడు ను కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారం పై చేస్తున్న కార్యక్రమాలను జెసి కి వివరించారు. జిల్లాలో ఆహార భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. జెసి మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకువెళ్లాలని సూచించారు, సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే చర్యలు చేపడతానన్నారు. త్వరలో డిసిపిసి సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):కళలకు.. కులం లేదు, పార్టీలేదు, మతం లేదు.. అంతా అభిమానమేనని చిరంజీవి అభిమానులు రుజువు చేస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఆగష్టు 22 వ తేదీ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు పురస్కరించుకుని సామాజిక సేవకుడు, చిరంజీవి బస్టాండ్ వ్యవస్థాపకులు పడాల శ్రీనివాసు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. పంతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పంతం కొండలరావు, తెదేపా రాష్ట్ర నాయకులు యర్రా వేణుగోపాల్ రాయుడు, జనసేన నాయకులు వై.శ్రీనివాస్, బిజెపి నాయకులు బొమ్ముల దత్తు, అడబాల రామకృష్ణ, వ్యాపారవేత్త నామాని వాసు పాల్గొన్నారు.కేకు కటింగ్ అనంతరం పర్యావరణ పరిరక్షణ కోరుతూ విద్యార్థులకు మొక్కలు పంపిణీ, గొడుగులు వితరణ, వికలాంగులకు వీల్ చైర్లు, హియరింగ్ మిషన్ లు పంపిణీ చేశారు. వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గత ఐదు రోజులుగా మూగ జీవాలకు ఆహారం వేయడం, అన్నార్తులకు ఆహార పొట్లాలు పంపిణీ, గోదావరి రేవుల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించినట్టు కార్యక్రమ నిర్వాహకులు పడాల శ్రీనివాసు తెలిపారు. కార్యక్రమంలో సబ్బెల్ల వెంకటరావు, రమేష్, పడాల వెంకటేష్, వేమగిరి నుంచి ప్రకాష్ లైటింగ్ నాగేశ్వరరావు, దేసినీడి రాంబాబు, హరి, లాయర్ సునీల్, స్వతంత్ర ఆటోస్టాండ్ అధ్యక్షులు అచ్చిరెడ్డి వాసు, అల్లాటి రాజు, ఆసూరి సుధాకర్, పడాల యశోదా కృష్ణ ఫ్రెండ్ సర్కిల్ యువత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# రైతు బజార్లను తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టరు చిన్నరాముడు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కలెక్టరు యస్. చిన్నరాముడు, రాజమహేంద్రవరం లోని మార్కెట్ యార్డ్, క్వారీ సెంటర్ మరియు వై. జంక్షన్ రైతు బజార్లను తనిఖీ చేశాయి. ఈ సందర్భంగా ఆయన కూరగాయల నాణ్యతను రిశీలించారు. రైతు బజార్లలో ఉన్న రికార్డులను కూడా తనిఖీ చేసిన ఆయన, ఎస్టేట్ అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, పౌర సరఫరాల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన బియ్యం మరియు కందిపప్పు ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. మార్కెటింగ్ యం. సునీల్ వినయ్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. ఉదయ భాస్కర్, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు ఇ. భాస్కర్, కె. శ్రీనివాస్, మరియు రోజియా పాల్గొన్నారు.



# క్రిటికల్ కేసుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## వైద్య సేవలు అందించిన వాటి వివరాలు కేర్ షీట్ లో నమోదు చెయ్యాలి : కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):మాతృ, శిశు మరణాలు నివారణలో క్లినికల్ పరిశీలనలు, సిఫార్సు లు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, క్రిటికల్ కేసుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. హైరిస్క్ కేసుల విషయంలో కేర్ షీట్ లో వైద్య ఆరోగ్య స్థితి మరణాల నివారణకు అందించిన చికిత్సా వివరాలు నమోదుకు చాలా ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఐఎమ్ఆర్, ఎంఎంఆర్,మరణాలపై సమగ్రంగా సంబంధిత కమిటి సభ్యులు, మెడికల్ ఆఫీసర్, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించడం కుండా ఆయా కేసుల ఆరోగ్య స్థితి గతుల తీవ్ర ఆందోళన కలిగించే అంశం అన్నారు. వైద్యులు, ఇతర అనుబంధ శాఖల సిబ్బంది అప్రమత్తం వ్యవహరిస్తూ, ప్రోటోకాల్ ప్రకారం చర్యలు తీసుకోవడం ద్వారా తప్పకుండా మరణాలు సంభవించకుండా నివారణ సాధ్యం అన్నారు. క్రిటికల్ కేరింగు తీసుకునే వాటి విషయంలో అత్యంత కీలకమైన పాత్రను డాక్టర్లు వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమీక్షలో భాగంగా పి హెచ్ సి లు ధవళేశ్వరం, పాలచెర్ల పరిధిలో సంభవించిన మాతృ మరణాలు



పై సమగ్రంగా ప్రశ్నలు అడిగారు. జిల్లాలో రెండు మాతృ మరణాలు, 22 శిశు మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. మరణాలు నివారించే అవకాశం ఉన్నా, వైద్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం నిర్లక్ష్యం, నిర్లిప్తత కారణం గా ఆయా మరణాలు సంభవించడం కారణంగా పేర్కొన్నారు. తల్లుల, పిల్లలకి దశల వారిగా వారికి అందచేసిన వైద్య సేవలు, వైద్యులు గుర్తించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆమేరకు కేర్ షీట్ లో వివరాలు నమోదు చెయ్యడం, క్రిటికల్ కేసుల విషయములో కేరింగ్ అవసరం అన్నారు. తదుపరి వారి ఆరోగ్య స్థితి గతుల ఆధారంగా ఏ ఆసుపత్రిలో సిఫార్సు చెయ్యాలో అక్కడికే సిఫార్సు చేస్తూ, సంబంధిత వైద్యులతో కేసు య్యొక్క ఆరోగ్య స్థితి వివరించడం ద్వారా తక్షణమే వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యం చేసిన కేర్ షీట్ లో స్పష్టత లేకపోవడం, దిద్దివేతలు ఉండడం పై కలెక్టర్ ప్రశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 22 శిశు మరణాలు సంభవించడం పై ఆర్డీవో విచారణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్, ఏ ఎన్ ఎం, పీ హెచ్ సి , సీ హెచ్ సి వరకూ ఆయా తల్లుల, పిల్లల ఆరోగ్య స్థితి గతుల గుర్తించి, వాటి వివరాలు ఎమ్ సి హెచ్ కార్డులో రికార్డు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రవేటు ఆసుపత్రుల్లో, ప్రభుత్వ ఆసుపత్రులలో సిసి కెమెరా లు పనిచేసేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయములో జాప్యం తగదని, ఎప్పటికప్పుడు ఆరోగ్య స్థితి, అందచేస్తున్న వైద్యం వివరాలు తప్పనిసరిగా బాధ్యత కలిగి నమోదు చెయ్యడం, వేరే ఆసుపత్రికి పంపే సందర్భాల్లో ఆయా వివరాలు అందించడం తప్పనిసరి అని తెలిపారు. పరిస్థితి తెలిసినా, ఈ విషయములో నిర్లక్ష్యం వహించిన యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోల్డెన్ అవర్ లో చికిత్సా అందజేసేందుకు, జాప్యం నివారణ చర్యలు లో భాగంగా సరైన చికిత్సా అందించే ఆసుపత్రికే సిఫార్సు చెయ్యల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఎంహెచ్వో డా కే వెంకటేశ్వరరావు, డీ సీ హెచ్ ఎస్ డా ఎన్ని పద్మశ్రీ, , డీ ఐ ఒ డా ఎన్. రాజకుమారి, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ గైనిక్ డా అక్కమాంబ, జనరల్ మెడిసిన్ డా విజయ్ బాబు , అనస్థీషియా డా మహిందర్, పీడియాట్రిక్ డా మోహన్ చంద్రశ్రీ, బ్లడ్ బ్యాంకు ప్రతినిధి డా సుజాత, పీ హెచ్ సి , సీ హెచ్ సి వైద్యులు, ఆశా వర్కర్, ఏ ఎన్ ఎం, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో ఇప్పటి వరకు 96,571 ఎకరాల పంట నమోదు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):కొవ్వూరు, 20.8.2024: జిల్లాలో ఈ - పంట ఖరీఫ్ 2024 లో ఇప్పటివరకు 96,571 ఎకరాల్లో పంట నమోదు పూర్తి అయిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు. కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ - పంట ద్వారా పథకాల అమలు ప్రామాణికంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పంటల భీమా, ధాన్యం కొనుగోలు వంటి అంశాలకు ఈ - పంట నమోదు ప్రాధాన్యతను వివరించారు. పంట నమోదు 15.9.2024 వరకు కొనసాగుతుందని తెలిపారు.

# డాక్టర్ కర్రి రామారెడ్డికి అరసం ఘన సత్కారం

## -పడాల వీరభద్రరావు రచించిన 'అల్లూరి వాస్తవ చరిత్ర' గ్రంథం విడుదల



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అరసం తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు, నిత్య విద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డి అమ్ముల పొదిలో మరో పాశు పతాస్త్రం చేరి, 38వ డిగ్రీ పొందిన సందర్భంగా అరసం తూ.గో.జిల్లా శాఖ ఘనంగా సత్కరించింది. మంగళవారం స్థానిక ప్రకాష్ నగర్ లోని మానస హాస్పిటల్ లో జరిగిన అరసం తూ.గో.జిల్లా శాఖ అధ్యక్షులు పడాల వీరభద్రరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ డాక్టర్ కరి రామారెడ్డి నిత్య విద్యార్థిగా 38 డిగ్రీలు, రాష్ట్రపతిచే అవార్డు పొంది రాజమహేంద్రవరానికే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచారని అన్నారు. ఆయన తూ.గో.జిల్లా అరసం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించడం గర్వకారణం అన్నారు. అలాగే ఈ సంవత్సరం జనవరిలో పడాల రామారావు జీవితం-సాహిత్యం, ఇప్పుడు ఆగస్టు 15న 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలైన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథాల ముద్రణకు డాక్టర్ రామారెడ్డి సహాయ సహకారాలు అందించారని, ఈ రెండు గ్రంథాలు అరసం తూ.గో.జిల్లా ప్రచురించడం జరిగిందని పడాల వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు రచించిన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథాన్ని డాక్టర్ కర్రి రామారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కర్రి రామారెడ్డిని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. పృథ్వి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే అల్లూరి వాస్తవ చరిత్ర గ్రంథ ముద్రణకు సహకరించిన దాత అరసం జిల్లా కార్యవర్గ సభ్యుడు సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజును అరసం జిల్లా కార్యదర్శి బిహెచ్వి రమాదేవి, ఉపాధ్యక్షుడు పివిబి సంజీవరావులు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు డాక్టర్ కర్రి రామారెడ్డికి, లోలభట్టు శ్రీనివాసరాజులకు అల్లూరి వాస్తవ చరిత్ర పుస్తకాలను అందజేశారు. అరసం కార్యవర్గ సభ్యులందరికీ పుస్తకాలను బహుకరించడం జరిగింది. తొలుత అరసం జిల్లా కార్యవర్గ సభ్యుడు బూడిద వీర్రాజు స్వాగతం పలుకుతూ డాక్టర్ కర్రి రామారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. రచయిత మల్లెమొగ్గల గోపాలరావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషిచేయాలి...

## -సీతంపేట పార్కులో కాంగ్రెస్ నేతలు ఘన నివాళులు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సీతంపేటలో రాజీవ్ గాంధీ పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకుల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభ్యున్నతికి అనుక్షణం కృషిచేసిన రాజీవ్ గాంధీ ఆయన సాధనకు కృషిచేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పి.సి.సి. సెక్రటరీ అబ్దుల్లా షరీఫ్, బెజవాడ రంగారావు, పి.సి.సి. సభ్యులు కిషోర్ జైన్, ఎండి షహన్షా, చింతాడ వెంకటేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు చామర్తి లీలావతి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటి, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ రంగాలను పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. తల్లి ఇందిరాగాంధీ మరణంతో భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి అనుక్షణం కృషిచేసారని కొనియాడారు. ఆర్థికంగా దేశాన్ని ముందుకు నడిపించడంతో యువతకు ఉద్యోగాల కల్పనకు అగ్ర ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. ఆనాడు ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు ప్రపంచడంలో భారత దేశం ఐటి రంగంలో పోటీ పడుతోందన్నారు. నేటి కాలంలో నాయకులు పరదాలు వేసుకుని వేల మందిని సెక్యూరిటీగా పెట్టుకుని పాలన సాగిస్తుంటే ఆయన సాధారణ వ్యక్తిగా అందరిని అప్యాయంగా పలుకరిస్తూ పాలన సాగించారన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, అధికారంలోకి తేవడానికి కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అందరూ కృషిచేయాలని కోరారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 200 మంది కళాశాల, పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసారు.కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు యిజ్జరౌతు సత్యనారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బత్తిన చంద్రరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల వీర్రాజు, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండ గోవింద రాజు, సురేషు, శ్రీను, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్



తనకల్లు, (శుభోదయం న్యూస్): కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి , రామ్ చరణ్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా ప్రభుత్వ హాస్పిటల్ హాస్పిటల్ సుపరిడెంటెంట్ %ణతీ%. హుస్సేన్ , బ్లడ్ సెంటర్ ఇంచార్జ్ %ణతీ%. శ్రీవాణి హాజరు అయ్యి పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టిన రోజు వచ్చింది అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి అభిమానులు రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు,మొక్కలు నాటే కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుపుతారు. చిరంజీవి గారు కూడా ఎవరైనా ఆపద అంటే చాలు తక్షణమే స్పందించే గుణం ఉన్నటువంటి గొప్ప మనిషి అటువంటి వ్యక్తిని ఆదర్శంగా భావించి కదిరి పట్టణంలో



రక్తదానం కార్యక్రమం ఏర్పాటు. చెయ్యడం హర్షించదగిన విషయం మీ అందరి ఆశీస్సులతో చిరంజీవి గారు, పవన్ కళ్యాణ్ గారు,రామ్ చరణ్ గారు నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాం అని తెలియజేశారు. అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల మాట్లాడుతూ " చిరంజీవి గారికి , పవన్ కళ్యాణ్ గారి కదిరి మెగా అభిమానుల తరపున పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలుపుతూ రక్తం అందక ఎవరూ చనిపోకూడదు అనే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందని ఈ సంవత్సరం కూడా ఈ బ్లడ్ క్యాంప్ లో చాలా మంది అభిమానులు పాల్గొని రక్తదానం చేసినదంకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో 50 మంది మెగా అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహణలో అఖిల భారత చిరంజీవి యువత,రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి సభ్యులు,రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్ , రాజేంద్ర,కార్తిక్,చక్రి,సోము, చక్రధర్,హర్ష,గోపీనాథ్, ముజీబ్, రఘు, వందేమాతరం టీమ్ సభ్యులు మరియు మెగా అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

### అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఈ రోజు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి 80 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, పోతారెడ్డిపేట తాజా మాజీ ఎంపీటీసీ మంద చంద్రసాగర్, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె అనిల్,అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు,భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బేగంపేట గ్రామ అధ్యక్షుడు ఉద్ధమారి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తే వెంకటేశం, షేర్ పల్లి స్వామి, ఉద్ధమారి నవీన్, పుల్లని ఎల్లయ్య, పొట్టేల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): సిద్దిపేట మధ్యలో చిట్టాపూర్ గ్రామ శివారులో ఈరోజు తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న రహదారి మధ్య కల్వర్టు కోసం గుంత తీయడం దానికి అడ్డుగా ఇలాంటి భారీ కేట్స్ పెట్టకపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం బలైంది శ్రీ గాధ గ్రామానికి చెందిన బందెల రాజు అనే యువకుడు ఈ యొక్క గుంతలో పడి మరణించడం జరిగింది ఆ యొక్క వ్యక్తి కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలబడి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై రాస్తారోకో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఇందులో శ్రీ గాధ గ్రామానికి చెందిన యువకులు బిఎస్పీ జిల్లా నాయకులు మోతే నర్సింలు ఇతర సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది రాకపోకలకు అంతరాయం కలగడంతో అక్కడికి భూం పల్లి ఎస్సై గారు తమ సిబ్బందితో చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి రహదారి కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి తగిన న్యాయం చేస్తానని హామీని ఇవ్వడం జరిగింది దాంతో రాస్తారోకో విరమించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని పెందోర్ ధర్మ్ మహా పాదయాత్ర...!



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్), ఆగస్టు 20:కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని ఆదివాసి పల్లెల్లో కనీస మౌలిక వసతులు విద్య వైద్యం రోడ్లు డ్రైనేజీలు వ్యవస్థ కల్పించాలని, అలాగే రాష్ట్రంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఆదివాసి బిడ్డ పెందోర్ ధర్మ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు మహాయా పాదయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా పెద్దపల్లికి చెందిన భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శీలం శ్రీనివాస్ ముదిరాజ్, Brs పార్టీ జిల్లా నాయకులు గుర్రమ్ సంపత్ గౌడ్ మంగళవారం మహా పాదయాత్ర చేస్తున్న ధర్మ్ కు ఘనంగా స్వాగతం పలికారు శాలువాతో సన్మానించి శాంతియుతంగా చేస్తున్న ఆయన పాదయాత్రను అభినందించారు. ముఖ్యమంత్రి పల్లెల్లో , పట్టణాల్లో అభివృద్ధి మౌలిక వసతులు కల్పించాలని ధర్మ్ కు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఆదివాసి నాయకులు కురు సింగ్ అచ్యుతరావు పెందూర్ రాజు పటేల్ వెడమ బాబురావు పటేల్ తెలంగాణ Tjs నాయకులు గోనెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా జీవిత లక్ష్యం

### సేవ్ భద్రాద్రి సంఘం అధ్యక్షులు

## పాకాల దుర్గాప్రసాద్ వెల్లడి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (శుభోదయం న్యూస్ ): ఆగస్టు 20: సొంత పని కొంత మానుకొని పొరుగు వానికి సహాయపడవోయ్ అన్న గురజాడ మాటలను. ఆదర్శంగా తీసుకొని నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాల లక్ష్యంతో భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో పనిచేస్తున్నానని. సేవ్ భద్రాద్రి సంఘం అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ తెలియజేశారు మంగళవారం ఆయన నివాస గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘంచేసిన అనేక ప్రజా సేవాబావ కార్యక్రమాలను వివరించారు పజలకు సేవ చేయట%శీ%లో ఉన్న ఆనందం .తృప్తి చాలా గొప్పద ని ఆయన వివరించారు .ప్రజాసేవలో ఉన్న మాధుర్యాన్ని సేవ వారికి మాత్రమే తెలుస్తుందని జీవితానికి అంతకుమించిన తృప్తి మనశాంతి మరొకటి లేదని ఆయన చెప్పారు సేవ్ భద్రాద్రి సంఘం ఆధ్వర్యంలో సుమారు 36 లక్షల రూపాయలు దాతల నుండి మానవతావాదుల నుండి చందాల రూపంలో




వచ్చాయని దాతలు ఇచ్చిన ఇట్టి విలువైన ప్రతిరూపాయని ప్రజలకు ఉపయోగపడే విధంగా. భద్రాచలం పట్టణంలో అభయాంజనేయ స్వామి గుడి పక్కన కమ్యూనిటీ హాల్ నిర్మించి తలపెట్టినట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగానే ఈనెల 28వ తారీఖున శంకుస్థాపన కూడా చేయనున్నట్లు ఆయన వివరించారు. దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరు ప్రఖ్యాతలు పొంది న భద్రాచలం పవిత్ర పుణ్యక్షేత్రానికి .దేశం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు ప్రతిరోజు వచ్చి రామయ్యను దర్శించుకుంటారని వారికి వసతి సౌకర్యంతో పాటు.. ఆగస్టు నెలలో సంభవించి గోదావరి వరదల కారణంగా వరద బాధితులకు మేము నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ బాధితులకుషెల్టర్ గాఉపయోగపడుతుందని ఆయన వివరించారు. పకృతి వైపరీత్యాల కారణంగా సంభవించి నష్టానికి తమ సంఘం వంతుగా ఇటీవల కేరళలో జరిగిన నష్టానికి భద్రాద్రి సేవా సంఘం తరపున 25 లక్షల రూపాయల ను కేరళ ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగిందని ఆ సహాయంనాకు చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఎక్కడ ప్రజలకు నష్టం జరిగిన తన సంఘం ఆధ్వర్యంలో సహాయం చేసేందుకు మానవత్వంతో ముందుంటామని. ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు. నాకు ఓపికను ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న భద్రాద్రి రామయ్యకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. భద్రాద్రి సేవా సంఘం అందిస్తున్న విశిష్ట సేవలను. మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు దాతలతో పాటుగా అన్ని వర్గాల ప్రజలు సహకారం ఆశీస్సులు కావాలని ఆయన కోరారు. ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమైన పాకాల దుర్గాప్రసాద్ కు ఆయన సతీమణి కూడా అండగా నిలవడం ప్రతి సేవా బావ కార్యక్రమాలు పాలుపంచుకొని భర్తని ప్రోత్సహించడం .నేను సైతం సేవా కార్యక్రమాలకు అంకితం అంటున్న పాకాల లక్ష్మి గారినీకూడా భద్రాద్రి సేవా సంఘం అభినందించింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల శ్రీనివాస్. ట్రెజరర్ షేక్ అజీమ్. కమిటీ జె మెంబర్స్ పరమి సోమశేఖర్. కే సంతోష్.. టీవీ చంద్రశేఖర్. బి హరిచంద్ర నాయక్. కంభంపాటి సురేష్. జి మాధవరెడ్డి. పి కేశవ. జె చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సీబీఐటీ విద్యార్థులు అత్యాచార బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ




హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): ఇటీవల జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని సీబీఐటీ విద్యార్థులు అత్యాచార బాధితులకు సంఘీభావంగా క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఈ శాంతియుత కవాతు బాధితులను గౌరవించడం, లైంగిక హింసకు సంబంధించిన ముఖ్యమైన సమస్య గురించి అవగాహన కల్పించడం మరియు న్యాయం మరియు వ్యక్తులందరి గౌరవం మరియు హక్కులను కాపాడే సంస్కరణల కోసం ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం కేవలం పాదయాత్ర మాత్రమే కాదు, పెరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా చేసిన ప్రకటన. అటువంటి నేరాలకు వ్యతిరేకంగా




సంఘం ఐక్యంగా నిలబడుతుందని మరియు బాధితులకు వారికి తగిన న్యాయం జరిగేలా చూసేందుకు కట్టుబడి వుంది. సీబీఐటీ ఎన్ఎస్ఎస్ , చైతన్య సృజన మరియు




చైతన్య సురక్ష నిర్వహించిన "స్ట్రెంత్ ఇన్ సాలిడారిటీ" ఈవెంట్ అత్యంత ప్రభావవంతంగా ఉంది, ఇందులో 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మార్చ్‌కు సిబిఐటి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి నరసింహులు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం గణేశ్వర్ రావు, డాక్టర్ జి విజయలక్ష్మి, డాక్టర్ ఎ సత్యవతి, గౌరవనీయులైన అధ్యాపకులు ప్రొఫెసర్ కె జగనాధరావు, రాధాకృష్ణ ప్రసాద్, డాక్టర్ జీఎన్ ఆర్ ప్రసాద్ నాయకత్వం వహించారు. విద్యార్థి అధ్యక్షులు అఖిలేష్ రెడ్డి, ఎల్. ఈశ్వరాదిత్య, కె. శివాత్మిక రెడ్డి, సిబిఐటి విద్యార్థులు. మార్చ్ అనంతరం విద్యార్థులు బాధితులకు మౌనంగా సంతాపం తెలుపుతూ హస్తముద్రల కార్యక్రమంలో పాల్గొని తమ సానుభూతిని తెలిపారు. మనమందరం అత్యాచార బాధితులకు అండగా ఉంటాము మరియు న్యాయం కోసం మేము డిమాండ్ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేశారు . బలమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లు, ఇప్పటికే ఉన్న చట్టాలను మెరుగ్గా అమలు చేయడం మరియు ప్రాణాలతో బయటపడిన వారికి సమగ్ర మద్దతు వ్యవస్థల తక్షణ అవసరాన్ని కూడా ఈవెంట్ హైలైట్ చేసింది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



రెంటచింతల (శుభోదయం న్యూస్): దేశంలో టెక్నాలజీని, టెలీ కమ్యూనికేషన్లు, సమాచార సాధన పరికరాలు తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిన దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం నిర్మాత అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కర్నాటి కోటయ్య కొనియాడారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను రెంటచింతలలో కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హయాంలోనే దేశంలో ఐటీ, టెలికాం విప్లవానికి, బ్యాంకింగ్ వ్యవస్థకు పునాదులు పడ్డాయన్నారు. ఈరోజు దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి రాజీవ్ గాంధీ కృషియే కారణమన్నారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశా నిర్దేశం చేసి ఆచరణలో నేటి తరానికి రాజీవ్ గాంధీ మార్గదర్శిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, బత్తుల జాకబ్ రాజు, కొమ్ము ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమలను నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం




రెంటచింతల (శుభోదయం న్యూస్): దోమలను నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రమైన రెంటచింతలలో అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వై ఆర్ ఎస్ హైస్కూల్లో వైద్యులు ఎన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఆడ అనాఫిలిస్ దోమల వల్లే మలేరియా మనుషులకు వ్యాప్తిస్తుందని బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ 1897లో కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దోమ కాటు వల్ల ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తాయని, దోమల ఉత్పత్తి నివారించేలా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అందరం సమిష్టి కృషితో పనిచేస్తూ పారిశుద్ధ్యాన్ని చక్కబెట్టి, దోమలు ఉత్పత్తికి ఆవాసాలైనా నీటి నిల్వలు లేకుండా పరిసరాలను ఉంచితే దోమల రహిత దేశంగా ప్రకటించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు హేమ, మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు అంకమరావు, ఎం పి హెచ్ ఓ శర్మ, ఆంజనేయులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



రెంటచింతల (శుభోదయం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతో పాటు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని గోలి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన, పరిసరాల పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలు తీరు సంబంధిత రికార్డులు,ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలను పరిశీలించిన ఆయన పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, భోజనం రుచి చూచి పాఠశాల ఉపాధ్యాయుడు నాసరయ్యకు తగు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా అవుతున్న గుడ్లను, చిక్కిలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శుభ్రతను పాటిస్తూ చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి మినరల్ వాటర్ అందించాలని సిబ్బందికి సూచించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీవో రమాకాంత్ రెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీవో రాజేష్, ఎంఈఓ శివనాగేశ్వరరావు, వీఆర్వో నాసరరెడ్డి తదితరులున్నారు.

## వోల్వో డంఫ్ ట్రక్ ఆఫరేటర్ శిక్షణ ప్రారంభించిన-1 జియం డి.లలిత్ కుమార్



రామగుండం (శుభోదయం న్యూస్ ):సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కల్పన (సి.యస్.ఆర్) లో భాగముగా నిరుద్యోగ యువతకు ఓపన్ కాస్ట్ లలో నడుచు బారి యంత్రములు వోల్వో డంఫ్ ట్రక్ ఆఫరేటర్ శిక్షణ కార్యక్రమమును ఈరోజు టి.టిసి నందు ప్రారంభించబడినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్ హాజరయి 52 మందికి వోల్వో డంప్ ట్రక్ శిక్షణను పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భముగా జియం మాట్లడుతూ వోల్వో డంప్ ట్రక్ శిక్షణను ప్రత్యేకించి హెవి డ్రైవింగ్ లైసెన్స్ అర్హత గల నిరుద్యోగ యువతకు ఉపాధి జీవనోపాధి కల్పించుటకు సింగరేణి సంస్థ




(సి.యస్.ఆర్) నిధుల ద్వారా వివిధ 11 ఏరియాల నుండి ఎంపికయిన వారికి టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ (టిటిసి) ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 7 బ్యాచులుగా 335 ,మందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని ప్రస్తుతం ఇప్పుడు 52మందిని శిక్షణ ఇస్తున్నమని వీరికి 18 రోజులు యం.వి.టి.సి నందు బెసిక్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తదుపరి వోల్వో ఉంప్ ట్రక్ మీదా 12 రోజులు ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా మెళకువలు నేర్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి శిక్షణ పూర్తి అయిన తదుపరి 46 రోజుల పాటు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ అనగా ప్రతీ ఒక్కరు స్వతహాగా వోల్వో డ్రైవింగ్ చేయడం జరుగుతుందని ఇట్టి నేర్చుకున్న వారికి చివరలో 2 రోజుల పీడ్ బ్యాక్ క్లాసులు నిర్వహించి అర్హత గల అభ్యర్థులను వోల్వో ఆఫరేటర్ గుర్తింపు సర్టిఫికెట్స్ అందజేయబడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, సిఎంఓఏఐ వైస్ ప్రసిడెంట్ మల్లేష్, యస్ఓటు జియం రాంమోహస్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, టిటిసి యస్.ఐ ఆశోక్ రావు , వోల్వో కంపెనీ స్కిల్ డెవలఫ్ మెంట్ మేనేజర్ హరిబాబు, విటిసి మేనేజర్ డినీల్, సీనియర్ పి.ఓ హన్మంతరావు, రామయ్య తదితరులు పాల్గోన్నారు.

## తాడ్వాయి మండల కేంద్రంలో రైతుల ధర్నా:



తాడ్వాయి (శుభోదయం న్యూస్ :-మండల కేంద్రములో రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత లేని పోనీ కొర్రిలు పెట్టి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రేస్ ప్రభుత్వంపై మండి పడుతూ సీఎం రేవంత్ రెడ్డి యొక్క దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మండల తహశీల్దార్ గారికి రైతుల సమస్యల వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల మహానాడు 21న భారత్ బంద్ ను విజయవంతం చేయండి



గోదావరి (శుభోదయం న్యూస్): స్థానిక ప్రధాన చౌరస్తాలోని మాల మహానాడు కార్యాలయంలో రేపు అనగా 21 వ తేదీన ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ భారత్ బంద్ విజయవంతం చేయాలని ప్రధాన చౌరస్తాలో భారత్ బంద్ ను విజయం చేయండి మెయిన్ చౌరస్తాలో గల మాల మహానాడు కార్యాలయంలో రేపు జరగబోయే ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ 21న తేదీ రేపు భారత్ బంద్ ను విజయవంతం చేయాలని మాల మహానాడు సీనియర్ నాయకులు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు దాసరి దశరథం పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు శాస్త్రీయత లేకుండా ఇష్టానుసారంగా వర్గీకరణ పై తీర్పు చెప్పడం ఉప వర్గీకరణ పై చేసే మోసాలు బాటను రాష్ట్రాలకు కల్పించాలని తీవ్రంగా దళిత సంఘాలు ఖండించాలని ఈ బందుకు విద్యార్థులు వ్యాపార వాణిజ్య రంగాలకు ఆర్టీసీ యాజమాన్యం ఆటో యూనియన్లు సోదరులు అన్ని రంగాలు ఉద్యోగస్తులు సహకరించి అందరూ భారత్ బందరు విజయవంతం చేయాలని మాల కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిట్టల వెంకటి నంది నగేష్ ఎరుకల లింగమూర్తి ఎరుకల లక్ష్మణరావు అప్పాల పోషం మాలెం మధు సోగాల వెంకటి దాసరి రమేష్ బొమ్మక వెంకటేశ్వర్లు కొండ కుమార్ నంది నగేష్ తదితరులు పాల్గొన్నారు.



### తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ

పాపన్నపేట, (శుభోదయం న్యూస్):పాపన్నపేట తహసిల్దార్ గా సతీష్ కుమార్ మంగళవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇదివరకు అల్లాదుర్గం మండలంలో విధులు నిర్వహించి, బదిలీపై పాపన్నపేటకు వచ్చారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## భారత్ బంద్ ను విజయవంతం చేయాలి



కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్) :-సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 21న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇన్ని రోజులు అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉన్న మాల మాదిగల మధ్య విభజించు పాలించు అనే నినాదంతో వర్గీకరణను బిజెపి ప్రభుత్వం తెరపైకి తేవడం జరిగింది. భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తేదీన ఏబిసిడి ఎవరికన్నా చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారం కల్పించడానికి కామారెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీలు ఎడ్ల రాజు, సూతారి సుధాకర్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి బహుజన వర్గాలకు రాజ్యాధికారం వస్తే మాటలు సాగవు అనే ఉద్దేశంతో వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల్లాతో తీర్పును చెప్పించడం జరిగింది. ఈ తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నందువల్ల అన్ని రాష్ట్రాల్లోని మాలలు మాల ఉపకులాలు నష్టపోతున్నారు. మాలలు మాలో ఉపకలాలకు జనాభా లెక్కించి వారికి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి డిమాండ్ చేస్తున్నాము. లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలు మాల ఉపకులాలు కలిసి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరలో ఉన్నాయి. దీనిని వెంటనే గమనించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలని కోరుచున్నాము. రేపు జరిగే ఆగస్టు 21 తారీఖున వర్తక, వాణిజ్య, బార్ అసోసియేషన్, విద్యాసంస్థలు, బార్ అండ్, రెస్టారెంట్లు, హెూటల్లు,ఫార్మా, అండ్ డ్రగ్స్,ఆర్టీసీ, యాజమన్యం ఆటో యూనియన్ వాళ్ళు, సామాన్య ప్రజలు అందరు కలిసి భారత్ బంద్ కు మద్దతు ఇచ్చి బంద్ విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో మాలలు మాల ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని భారత్ బంద్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరుచున్నాము.ఇట్టి కార్యక్రమంలో మీసాల సత్యం కంకణాల రమేష్. సంగి రాజలింగం. మీసాల భూపతి రాజు.సుతారి భూమేష్. మీసాల శంకర్.ఎడ్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## మాంబాజీపేట్, కొండాపూర్ తాండ గ్రామ బిజెపి గిరిజన మోర్చా కమిటీ ఏర్పాటు..



లింగంపేట్ (శుభోదయం న్యూస్ ):-మండలంలో కొండాపూర్, ముంబాజీపేట్ తండా లలో బి జె పి గిరిజన మోర్చా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ మాట్లాడుతూ. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బాదావత్ నవీన్ నాయక్ ఆదేశం మేరకు గ్రామ కమిటీని ఏర్పాటు చేశామని వారు కోరుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ప్రజలకు అవగాహన చేయాలని కోరారు. గ్రామ అధ్యక్షుడు రామావత్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ గణేష్, ఉపాధ్యక్షులు గూగుల్ రాములు, బానోత్ తరుణ్, మాలోత్ గణేష్, కార్యదర్శి దేవశోత్ చందు, భాను పురుషోత్త, సభ్యులు దేవి సింగ్, రాహుల్, శ్రీరామ్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ చిత్రపటానికి పాలాభిషేకం



గాంధారి(శుభోదయం న్యూస్ ):-మండల ప్రజల, యువకుల ఎన్నో ఏళ్ళ చిరకాల స్వప్నం అయినటువంటి మినీ స్టేడియంను, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ మంజూరు చేయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎందుకు గాను మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గాంధారి మండల యువకులు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాన్ని నిరవేరుస్తూ మాట నిలబెట్టుకున్న ఎల్లారెడ్డి ముద్దుబిడ్డ శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ కు మండల ప్రజల తరపున,యువకుల తరపున, హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అంతే కాకుండా యువకులందరం కలసికట్టుగా ఉండి ముమ్మందు మదన్ మోహన్ రావ్ సహకారంతో డిగ్రీ కాలేజీ, కావాలని కూడా అడిగాము అదికూడా నెరవేర్చుకుంటాం అని తెలిపారు

## ఛలో విద్యుత్ సౌధ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నాను విజయవంతం చేయాలి...

### జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 21న హైదరాబాద్ నగరంలో జరుగు తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ విద్యుత్ సంఘం అధ్యక్షులు శ్యాం మనోహర్, ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ పిలుమేరకుమహా ధర్నావిద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏంఆర్ రవీందర్ బోట్ల రాజేశ్వర్,ప్రెసిడెంట్ బాలెంలదుర్గయ్యలు ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.రవింధర్,రాజేశ్వర్ ,దుర్గయ్యలు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎస్సి ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పిస్తే ఓసి బీసీ సంఘం నాయకులు దళితులు అత్యున్నత స్థానాలకు వెళ్లుచున్నారు అని ఓర్వలేక కుట్రలు పన్ని మనకు అన్యాయం చేస్తున్నారు కాబట్టి ఇలాంటి దుర్మార్గపు చర్యలను తిప్పకొట్టడానికి విద్యుత్ సౌధ వద్ద ఆగష్టు 21బుధవారం రోజున మహా ధర్నా చేపట్టడం జరిగింది. అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు అయ్యే వరకు మా పోరాటం ఉంటుంది అని అన్నారు మా రాష్ట్ర నాయకత్వం అధ్యక్షులు శ్యాం మనోహర్ సెక్రటరీ జనరల్ మేడి రమేష్ లు ఎలాంటి పిలుపు ఇచ్చిన దానికి కట్టుబడి యాదాద్రి భువనగిరి జిల్లా డివిజన్ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. కాబట్టి ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ మహా నగరంలో దళిత ఉద్యోగుల సత్తా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ డివిజన్ అధ్యక్షులు జైపాల్ ,ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ తదితరులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన సదస్సు


### సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు



సిద్ధవటం, ఆగస్టు 20 (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని లింగంపల్లి వ్యవసాయ డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామం మంగళపల్లి పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై ఖరీఫ్ సీజన్లో ప్రతి శుక్రవారం రోజు 14 వారాలపాటు వరి పంటలలో విత్తనం మొదలుకో నీ పోత దశ వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల పాటు నిర్వహించాలని అలాగే సిబ్బంది రికార్డ్స్ నిర్వహణ పక్కాగా ఉండాలని ఆయన సూచించారు మిత్ర శత్రువు పురుగుల గురించి స్వల్పకాలిక దీర్ఘకాక స్వల్పకాలిక కామ దీర్ఘకాలిక ప్రయోగాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సహాయకులు ఆకుల వంశీ కామ శివ ఫణీంద్ర మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది మరికొందరు పాల్గొన్నారు పొలం పొలం మడి కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారి నాగరాజు.

## తెలంగాణ మాదిగల జర్నలిస్టుల ఫోరం ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

### టిఎంజెఎఫ్ అధ్యక్షులు పనుమటి సైదులు



అడ్డగూడూర్ ( శుభోదయం న్యూస్ ) : హైదరాబాద్ నగరంలో బుధవారం రోజున రవీంద్రబారతిలో జరుగు తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం మరియు మాదిగ ఉప కులాల జర్నలిస్టుల ఫోరం ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని టిఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడియం నాగయ్య,టిఎంజేఎఫ్ జిల్లా నాయకులు పరమేష్ గూడెపు,అడ్డగూడూర్ టిఎంజేఎఫ్ మండల అధ్యక్షులు పనుమటి సైదులు పిలుపునిచ్చారు.తదనంతరం మాట్లాడుతూ.... జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు ప్రతి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు మరియు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టులను బెదిరించడం లాంటివి జర్నలిస్టులపై దాడులు నిరోదించేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని రేపు హైదరాబాద్ లో జరిగే టిఎంజేఎఫ్ సభలను విజయవంతం చేయగలరు.ఈ కార్యక్రమంలో టిఎంజేఎఫ్ కార్యవర్గ సభ్యులు బాలెంల కళ్యాణిదుర్గయ్య,నీర్మాల వెంకటేష్,చింత సుధాకర్,నీర్మాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ కు మరమ్మత్తులు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు ప్రారంభం అయ్యాయి. టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు ఆధ్వర్యంలో పట్టణంలో మరమ్మత్తులకు గురైన పైప్ లైన్ల ను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులను ఏర్పాటు చేశారు. మంగళవారం పట్టణంలోని చెన్నకేశవ నగర్ నందు మరమ్మత్తుల గురైన పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులను ఏర్పాటు చేసి నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు.

## గ్రామ సభలను విజయవంతం చేయండి : ఎంపీడీవో శకుంతల

నల్లచెరువు, ఆగస్ట్ 20, (శుభోదయం న్యూస్): ఈనెల 23న మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహించి గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శకుంతల మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం నందు గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు.ఈ గ్రామ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024- 2025 ఆర్థిక సంవత్సరము లేబర్ బడ్జెట్ ప్రకారం కొత్త పనులు ఎంపిక చేయు విషయం గురించి చర్చించడం జరుగుతుందన్నారు.ఈ గ్రామ సభలకు మండలం నుండి ప్రత్యేక అధికారులు హాజరవుతారన్నారు.ఈ గ్రామ సభలో గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు పంచాయతీ పెద్దలు ప్రజాప్రతినిధులు హాజరై ఉపాధి హామీ పనులను గుర్తించాలన్నారు.

## కాపులు అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించాలి -పంతం కి పబ్బినీడి ఘన సన్మానం




కాకినాడ, (శుభోదయం న్యూస్): కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, కాకినాడ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఐక్య కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు పబ్బినీడి వెంకటేశ్వరరావు కాకినాడలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేలకు కలిసి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీని ఘనంగా సన్మానించి, మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా పబ్బినీడి వెంకటేశ్వర మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్, శాసనసభ ఎన్నికలలో గెలుపొందిన కాపు కులస్తులందరినీ కలిసి సన్మానిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కాపుకులస్తులు అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించాలని, కాపులు రాజ్యాధికార దిశగా పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల కోఆర్డినేటర్ కాపురత్న కె.వి.ఆర్ నాయుడు, తిరుమల శెట్టి మురళి శ్రీనివాస్, పవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీనివాస కల్యాణం



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): మన్యం ఫణి కుమార్, సునీత దంపతుల సౌజన్యంతో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీనివాసుని కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా రాజమహేంద్రవరంలో సోమవారం సాయంత్రం జరిగింది. జేఎన్ రోడ్డు మన్యం గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వేదికపై శ్రీవారి ఉత్సవమూర్తులకు కమనీయంగా కల్యాణం జరిపించారు. వేదపండితులు వేణుగోపాల దీక్షితులు, సాయికృష్ణ శాస్త్రోక్తంగా జరిపించిన కల్యాణాన్ని భారీఎత్తున భక్తులు హాజరై తిలకించారు. మన్యం ఫణి కుమార్ దంపతులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారు, ముక్కామల పీఠాధిపతులు శ్రీధర్ స్వామీజీ, మాజీ ఎమ్మెల్సీ అదిరెడ్డి అప్పారావు దంపతులు, తెదేపా నేత గన్ని కృష్ణ, ఉండవల్లి అరుణ్ కుమార్, భాజపా నేత సోము వీర్రాజు, ఎమ్మెల్యే గోరంట్ల





బుచ్చయ్య చౌదరి, తది తర రాజకీయ ప్రముఖులు,పారిశ్రామిక వేత్తలు అనుపమ శ్రీనివాస్,శిద్దా పాండురంగారావు దంపతులు శిద్దా హనుమంతరావు దంపతులు,శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, ఎమ్.శివరామ్,మన్యం కుటుంబ సభ్యులు,శిద్దా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.నందూరి శ్రీనివాస్ ఆధ్యాత్మిక ప్రవచనాలు,చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన,అన్నమాచార్య ప్రాజెక్టు సంగీత విభావరి భక్తులను అలరించాయి.కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు మన్యం ఫణి కుమార్ దంపతులు స్వామి వారి లడ్డు ప్రసాదాలు అందచేశారు.

## బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో చిన్న సాయిబాబా దేవాలయం 11వ వార్షికోత్సవం





బాపట్ల రూరల్, (శుభోదయం న్యూస్) : బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో చిన్న సాయిబాబా దేవాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా , బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గెలిచినందుకు గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం చేయగా ఆ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో బాపట్ల మండలం అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, గుత్తికొండ రాజేష్,కుర్రా మాధవరావు, సర్పంచ్ రజిని,ఆచంట అమరేష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శుభోదయం

బుధవారం - 21 - జూలై - 2024

# కళారంగానికి...సమాజానికి చిరంజీవి చేసిన సేవలు అసమాన్యం



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్), గుంటూరు: పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో నాటకరంగ కళాకారులను ఘనంగా సన్మానించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి.సినీపరిశ్రమలో ఎవరి అండదండలు లేకుండా స్వయంకృషితో అత్యున్నతస్థాయి శిఖరాలకు చేరుకున్న పద్మభూషణ్ ,డాక్టర్ చిరంజీవి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గల్లా మాధవి అన్నారు. తన అసమాన నటనతో , నృత్యాలతో , ఫైట్స్ తో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది అభిమానుల్ని సంపాదించుకున్న కళామతల్లి ముద్దుబిడ్డ చిరంజీవి అంటూ కొనియాడారు. చిరంజీవి జన్మదినోత్సవాల్లో భాగంగా గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో మంగళవారం నాటకరంగ కళాకారులకు ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవి మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తి కళాకారులకుందన్నారు. తెలుగువాడి సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన తెలుగుతల్లి కన్నబిడ్డ చిరంజీవన్నారు. నడకలోనూ నాట్యం చేయగల నటరాజుడు చిరంజీవి అంటూ వ్యాఖ్యానించారు. చిరంజీవితో పోటీ పడగల శక్తి చిరంజీవికే తప్పా మరెవరికీ లేవంటూ పేర్కొన్నారు. ఒక్క తెలుగుసినీపరిశ్రమలోనే కాకుండా దక్షిణ భారతదేశ సినీ రంగంలో ఒకటి నుంచి పది స్థానాలూ ఆయనవేనని గల్లా మాధవి అన్నారు. ప్రపంచ సినీ జగత్తులో అభిమానుల్ని సేవా తత్పరులుగా తీర్చిదిద్దిన ఏకైక నటుడు చిరంజీవి అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కళా రంగానికి , సమాజానికి చిరంజీవి చేసిన , చేస్తున్న సేవలు అజరామరమన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకొని అన్నింటినీ ఓర్పుతో సహించి ఒక్కొమెట్టు ఎక్కుతూ , పడుతూ లేస్తూ చిరంజీవి సాగించిన జీవిత ప్రయాణాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆళ్ళ హరి కోరారు. అనంతరం కళాకారులకు పది వేల రూపాయల చెక్ ను అందించారు. ప్రముఖ నాటక రంగ కళాకారులైన పాగళ్ల సురేష్ , పట్టంశెట్టి చిట్టిబాబు , మన్యం వీరయ్య , పట్టంశెట్టి రాంబాబు , కుంచనపల్లి వీరరాఘవమ్మ , కుర్రా ఆంజనేయులు , యస్ కే మీరావలి , గుంజి రమణలను ఎమ్మెల్యే గల్లా మాధవి దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాభిమానులు పాములు , కూటమి నేతలునంది సరస్వతి , కసుకుర్తి అరుణ , రాధా కృష్ణ మూర్తి , సయ్యద్ చాంద్ , కోలా అంజి , కొలసాని బాలకృష్ణ , స్వామి , వడ్డె సుబ్బారావు , కోల చిరంజీవి , శేషు , బాలకృష్ణ స్టూడియో , పాములు , బాజి , ఖర్జూర శ్రీను , నాజర్ వలి , మిద్దె నాగరాజు తదితరులున్నారు.

## తనకల్లులో నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

తనకల్లు, ( శుభోదయం న్యూస్.) : తనకల్లు మండల కేంద్రంలో 21.08.2024 వ తేదీ బుధవారం మదనపల్లి రోడ్డు, రెడ్డీస్ హొటల్ పక్కన గల గల సాదియా క్లినిక్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ సాదియా తెలిపారు. ఈ శిబిరం నందు ఉచితంగా బ్లడ్ షుగర్, బిపి , ఇసిజి , 2డి ఎకో చేస్తారని, గుండె నొప్పి, చాతి నొ ప్పి, గుండె దడ,ఆయాసం, కళ్లు తిరగడం,గుండెలో మంట,చాతి లో బరువుగా వుండటం, నిద్ర లో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ళు వాపు రావడం,చమటలు పట్టడం మొదలగు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి వచ్చి చూపించు కోవాలని ఆమె అన్నారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆస్పత్రి, అనంతపురం ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### గురుకుల అడిషనల్ సెక్రటరీని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్



రామగుండం: ఆగస్టు20, (శుభోదయం న్యూస్)హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద ఎస్సీ సాంఘిక, సంక్షేమ శాఖ గురుకుల కార్యాలయంలో అడిషనల్ సెక్రటరీ హనుమంత్ నాయక్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రామగుండం గురుకుల సాంఘిక, సంక్షేమ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ మంగళవారం కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గురుకుల కళాశాలలు అన్ని తరగతులలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ కాలేదని, అనేక మంది విద్యార్థులు సీట్లు రాక ఎప్పుడు ప్రకటిస్తారని వేచి చూస్తూ చదువుకు దూరమవుతున్నారని, త్వరితగతిన సీట్లను భర్తీ చేసి, గురుకుల పాఠశాలలో విద్యార్థులందరూ చక్కగా చదువుకునే విధంగా చూడాలని కోరారు. గురుకుల పాఠశాలలో అనేక వసతులు కొరతతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని, గురుకుల పాఠశాలలో ప్రత్యేక్షంగా పర్యటించి, అక్కడున్న సమస్యలను తెలుసుకొని మరీ, ఆయా కళాశాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటన్నింటిని పరిష్కరించాలని తెలిపారు. రామగుండం గురుకుల కళాశాలలో అనేక సమస్యలున్నాయని, కళాశాలకు పర్మినెంట్ ప్రిన్సిపాల్ కూడా లేదని, తక్షణమే పర్మినెంట్ ప్రిన్సిపల్‌ను నియమించాలని కోరారు. అలాగే రామగుండం కళాశాలలో పూర్తి స్థాయిలో సిబ్బందిని, గురుకుల టీచర్స్‌ను నియమించాలని, ఏదో ఒక సబ్జెక్ట్ చెప్పే టీచర్లకు అదే సబ్జెక్ట్ అప్పగించాలని, అలా కాకుండా మరో సబ్జెక్ట్ అప్పజెప్పితే విద్యార్థులకు సరైన విద్య అందదని అన్నారు. అన్ని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, అలాగే వారిని క్రీడా రంగంలో ప్రోత్సహించే విధంగా చూడాలని, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, అన్ని హాస్టళ్లలో విద్యార్థులకు పడుకునేందుకు బెడ్లను ఏర్పాటు చేయాలని, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలందరికీ స్పోకన్ ఇంగ్లీష్ క్లాసులు పెట్టి ఇంగ్లీష్ ప్రావీణ్యం సాధించేలా చూడాలని, కార్పొరేట్‌కు ధీటుగా గురుకుల కళాశాలలు ఉండే విధంగా చూడాలని, చాలా హాస్టళ్లల్లో పిల్లలకు టాయిలెట్స్, బెడ్లు, వాటర్, రోడ్డు, జనరేటర్ సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గురుకుల అభివృద్ధికి ఎంతో ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాన్ని సద్వినియోగ పరుచుకుంటూ గురుకుల పాఠశాల అభివృద్ధికి సహకరించి, పిల్లల బంగారు భవిష్యత్‌కు తోడ్పడాలని కోరారు. సమస్యలన్ని విన్న గురుకుల అడిషనల్ సెక్రటరీ తమ దృష్టిలో కూడా కొన్ని సమస్యలున్నాయని, అన్నింటిని పరిష్కరిస్తామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్‌కు హామీ ఇచ్చారు.

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



రాజమహేంద్రవరం, ఆగస్ట్ 20, (శుభోదయం న్యూస్):అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజమహేంద్రవరం టు టైం సీఐ వి దుర్గారావు హెచ్చరించారు. బదిలీలలో భాగంగా విజయవాడ 4 స్టేషన్ నుండి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి టూ టౌన్ సీఐ గా తమను నియమించడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం టూ టౌన్ సిఐ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ దుర్గారావు మాట్లాడుతూ నగరంలోఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారిస్తామని ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అవలంబిస్తానన్నారు.

### కాలువలను క్లీన్ చేయించిన తెలుగుదేశం నాయకులు



యాడికి (శుభోదయం న్యూస్ ):మండలంలోని కోన రోడ్డు,చౌడేశ్వరి కాలనీ లోని పలు సైడ్ కాలవలు చెత్తా చెదారం, మట్టి పేరుకుపోయి మురుగునీరు పొంగిపోరలి వాహనదారులకు, పాదాచారులకు ,స్కూలు విద్యార్థులకు ఇబ్బందిగా ఉండడం గమనించిన తెలుగుదేశం యాడికి పట్టణ నాయకులు ఈవోఅర్ది వెంకటేశ్వర్లు ను సంప్రదించి జెసిబి తో క్లీన్ చేయించడం జరిగింది. గత మూడు ,నాలుగు సంవత్సరాలుగా చెత్తను క్లీన్ చేయకపోవడం వల్ల మురుగునీరు సరిగా వెళ్లడం లేదని ప్రజలు తెలిపారు.రెండు రోజులుగా మండల కేంద్రంలో కురుస్తున్న వర్షాలతో మురుగునీరు, వంకలో నీరు కలసి కాలువలు నిండి రోడ్లమీద నడుస్తున్న పాదచారులకు ఇబ్బంది కలిగిస్తుందని తెలుసుకొని బీసీ సెల్ అధ్యక్షుడు తిరపురం నీలకంఠకు విషయం తెలియజేయగానే పంచాయతీ వారి జెసిబి తో కాలువలు క్లీన్ చేయించి మురుగునీరు వెళ్లేలా చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కూన వెంకటస్వామి, తిరుమలేష్, కుమార్, వెంకటరాముడు పాల్గొనడం జరిగింది.

### బజాజ్ సంస్థలో రికవరీ బాయ్స్ కావలెను

జి వీరనారాయణ (బ్రాంచ్ మేనేజర్ పామూరు)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రముఖ ఫైనాన్స్ సంస్థ బజాజ్ నందు రికవరీల కొరకు రికవరీ బాయ్స్ కావలెను అని పామూరు బజాజ్ బ్రాంచ్ మేనేజర్ జి వీరనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి నుంచి ఏదైనా డిగ్రీ వరకు విద్యార్హత ఉండాలని అన్నారు. నెలసరి జీతం 15వేల నుంచి 18 వేల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఆసక్తి కలిగిన వారు జి వీరనారాయణ 9951573854 పై నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి అటకెక్కింది బోండా ఉమామహేశ్వరరావు




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : దేవినేని గాంధీ పురం, పాయకాపురం చెరువు పార్క్ ఏరియా, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతంలో సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరావు,డివిజన్ లోని రోడ్లు, పార్క్ లు సంబంధిత అధికారులతో కలిసి పర్యటించడం జరిగినది. నియోజకవర్గంలో 2019 నుండి 2024 వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోనటువంటి పార్కులు కుంటుపడిపోయిన రోడ్లను పరిశీలించి తక్షణమే పనులు ప్రారంభించి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతిరోజు శాసనసభ్యులిగా అధికారులతో కలిసి పరిశీలించడం జరుగుతుంది అని. ఈ సెంట్రల్ నియోజకవర్గంలో 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధి తప్ప గత వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అందుకు నిదర్శనమే ప్రతిరోజు తాము పర్యటిస్తున్నటువంటి పార్కులు రోడ్లు నిదర్శనమని, వాంబే కాలనీ నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు కు కనెక్టివిటీ గా ఉన్నటువంటి 80అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు దానిని గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి రోడ్డు వేయకుండా గుంటలుగా వదిలేయడం రాత్రిపూట ఈ రోడ్లమీద తాగుబోతులు గంజాయి తాగేవాళ్లు తిరుగుతూ చుట్టుపక్కల ప్రజలకు చాలా అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని, గతంలో 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ రోడ్డుకు శంకుస్థాపన చేశామని తరువాత ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు ఆగిపోయినయని తర్వాత వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వం ఈ రోడ్డు మీద కనీసం గుంటలు కూడా పోర్చలేదని, తిరిగి 2024 తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రోడ్డుకు పునర్ వైభవం తీసుకురావడానికి అడుగులు ముందుకు వేస్తున్నామని దీనికి అయ్యే ఖర్చును అధికారులతో ఎస్టిమేషన్ ఏపించి పనులు మొదలు పెడతామని.అలాగే ఇక్కడ ఉన్నటువంటి మున్సిపల్ పార్కులో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న టైంలోనే ఈ పార్కు అభివృద్ధి చేశామని, ఉదయం సాయంత్రం వాకర్స్కు ఉపయోగపడేలాగా తీర్చిదిద్ది పిల్లల ఆడుకునేందుకు ఎక్విప్మెంట్ ను ఏర్పాటు చేశామని, గత వైసిపి ప్రభుత్వంలో ఈ పార్కులో ఎటువంటి అభివృద్ధి లేక పార్కు మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయని దీనిని కూడా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి చుట్టుపక్కల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ పార్కు అభివృద్ధి చేస్తామని ఉదయం సాయంత్రం వాకింగ్ చేసుకోవడం పిల్లలతో ఆడుకోవడం వంటివి చేసే విధంగా తీర్చిదిద్దుతామని అలాగే ఈ నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని రోడ్లు పార్కులు స్కూల్స్ అభివృద్ధి చేసి ప్రజలకు అందజేస్తామని బోండా ఉమా, హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి దుర్గారావు పెప్సీ, దాసరి ఉదయశ్రీ, శ్రీనివాసరావు, పోలిశెట్టి అమ్మ రావు, దాసరి కనకారావు, ఆకుల సూర్య ప్రకాష్, చింతల దుర్గాప్రసాద్, అన్నా బత్తుల ( శీను, దొడ్డి చింతల ప్రాణికుమార్, వలివేటి శ్రీను, శివకుమారి, జగదీష్, సాంబశివరావు, నాగేశ్వరావు, స్వామి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తిరివీధీ వారి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దారపనేని దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో తిరివీధి రమణయ్య ధర్మపత్ని నవ్య దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు పాల్గొని రమణయ్య, నవ దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు విఠపు కుమారస్వామి వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల వేడుకగా నిర్వహించారు. గోగినేని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతులు, ఏలూరి విజయ చంద్రబాబు, సావిత్రి దంపతులు, పచ్చావా వెంగయ్య, డాక్టర్ తిరి వీధి చెన్న కృష్ణయ్య, డాక్టర్ రమాదేవి దంపతులు, తిరి వీధి గోపాల్ దంపతులు, గడ్డం రాజేంద్ర అండ్ బ్రదర్స్, తిరివీధీ వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

### కడప చెన్నై జాతీయ రహదారిపై రెండు వాహనాలు, డి పలువురికి స్వల్ప గాయాలు



సిద్ధవటం, ఆగస్టు 20 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారిపై జేఎంజె కళాశాల సమీపంలో తిరుపతి నుండి హైదరాబాదుకు వెళుతున్న కారు ఎర్రగుంట్ల నుండి చెన్నై కు వెళుతున్న సిమెంట్ లారీ అదుపుతప్పి ఢీకొనడంతో కారులో ఉన్న పలువురికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానిక ప్రజలు సమాచారం తెలిపారు ఈ విషయమై సిద్ధవటం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ శ్రీనివాసులు కు వివరణ కోరగా వాహనములు ఢీకొన్న విషయం మాకు ఎటువంటి సమాచారం అందలేదన్నారు రోడ్డు ప్రమాదంలో ఢీకొన్న కారు.

### వీధి దీపాలు వెలగక అంధకారంలో జాతీయ రహదారి



తనకల్లు (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండల కేంద్రం లో జాతీయ రహదారి ఎన్ హెచ్ 42 లో డివైడర్ ఎల్ఈడి లైట్లు వీధి బల్బులు వెలగకపోవడం రాత్రి పూట రోడ్డు మార్గాన వాహనదారులు గాని చిన్న పిల్లలు ప్రజల వెళుతుంటే ఇబ్బందులు పడుతున్నారు .ఇది గమనించిన ప్రజలు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. రోడ్డు మార్గాన మధ్యలో ఉన్న డివైడర్ల ఎల్ఈడీ లైట్లు రెండు సంవత్సరాలు వెలకకపోవడం ప్రమాదాలు జరుగుతుంటే కూడా పట్టించుకోని అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు తక్షణమేఅధికారులు స్పందించి వెంటనే ఎల్ఈడి బల్బులు వెలగేలా చూడాలని మండల వాసులు కోరుతున్నారు

## వదంతులు నమ్మవద్దండి

నల్లచెరువు (శుభోదయం న్యూస్ ):మండల పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం పరిసరాలలో చిరుత పులి సంచరిస్తుందని వస్తున్న వార్తలో ఎటువంటి నిజము లేదని ఆలయ ఈవో రవీంద్ర రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటువంటి వదంతులను మండల ప్రజలు ఎవరు నమ్మవద్దని కోరారు. సోమవారం రాత్రి ఆలయ పరిసరాలలో చిరుత పులి సంచరిస్తుందని వాట్సాప్ ఇతర గ్రూపులలో ప్రచారం అవుతున్న వార్తలలో ఎటువంటి వాస్తవం లేదన్నారు.గత సంవత్సర%శీ% డిసెంబరు 30న తిరుమలలో చిరుత పులి సంచరిస్తున్న ఫోటోను తీసుకొని కొందరు ఉద్దేశ్యపూర్వకముగా పాలపాటి దీన్నే ఆలయ పరిసరాలలో సంచరిస్తుందని ప్రసారం చేస్తున్నారన్నారు ప్రచారం చేస్తున్నారన్నారు.దీనిని ఖండిస్తూ దేవస్థాన పరిధిలో గల నిఘా కేమరాలను పరిశీలించగా ఎక్కడా కూడా రికార్డ్ కాలేదని తెలిపారు. కావున భక్తాదులు పై విషయాన్ని గమనించి యధావిదిగా దేవస్థానమునకు వచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## దళిత మహిళ పై కొడవలితో దాడి




తనకల్లు (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా, తనకల్లు మండలం, కోటపల్లె హరిజనవాడ కి చెందిన దళిత మహిళా శంకరమ్మ (38) ను,అదే గ్రామానికి చెందిన మనోజ్ నాయుడు, అనసూయమ్మ, చిన్నక్క వీరు ముగ్గురు కలిసి కొడవలితో దాడి చేయడం జరిగింది.వివరాల లోకి వెళితే పొలం లో ఒంటరిగా నిర్మానుష్య ప్రదేశంలో గడ్డి కొస్తుండగా శంకరమ్మ ను వీరు ముగ్గురు 300 అమౌంట్ కోసం ఈమె పై కొడవతో తల మీద,ముఖం పై,దారుణం గా గాయపరిచారు.తప్పించుకొని ఊర్లోకి పరుగెత్తుకుంటూ రాగా ప్రాణాలతో బయటపడింది,చికిత్స కోసం కదిరి ఏరియా హాస్పిటల్ కి తరలించడ జరిగింది. ఈ ఘటన ను పోలీసు వారు సహకరించి ,వారిపై చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

### ఘనంగా భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి జయంతి



తనకల్లు (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షానవాజ్ గారి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి 80వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి రాజీవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా షానవాజ్ గారు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ గారు టెక్నాలజీకి ఆధ్యుడు అని తన హయంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో గొప్ప గొప్ప సంస్కరణలు చేపట్టి నవీన భారతదేశంలో కొత్త కొత్త టెక్నాలజీని పరిచయం చేస్తూ యువతకు గొప్ప మార్పు దిశగా దేశాన్ని నడిపించారని ఆయన తన చివరి ఊపిరి ఉన్నంతవరకు భారత దేశ ప్రజల సంక్షేమం కోసం దేశాన్ని ప్రగతి బాటలో నడిపించారని అన్నారు. ఆయన తన చిన్న వయసు40 సంవత్సరములోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు, అదేవిధంగా రాబోయే రోజుల్లో తన తనయుడైన శ్రీ రాహుల్ గాంధీ గారు భారతదేశానికి గొప్ప అభివృద్ధి దిశగా పరిపాలన అందించడానికి సిద్ధంగా ఉన్నారని రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిగా గెలిపించి దేశానికి ఒక మార్పు దిశగా నడిపించడానికి మనమందరం శ్రీ రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తిని పాటించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కదిరి అసెంబ్లీ అధ్యక్షుడు షేక్ అల్లా బకాష్, జబీవుల్లా, రవి, నాగరాజ్, నాయకులు ఫయాజ్, నాగేంద్ర, షబ్బీర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉండాలి :సీఐ నారాయణ రెడ్డి



తనకల్లు, (శుభోదయం న్యూస్): కదిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే క్రమములో భాగంగా ఈ రోజు ఉదయము పట్టణములోని వేరు, వేరు ఆటో స్టాండ్ లకు చెందిన సుమారు 200 మంది ఆటో డ్రైవర్లకు కదిరి టౌన్ సిఐ నారాయణరెడ్డి పోలీస్ స్టేషన్ వద్ద మీటింగ్ నిర్వహించి అందరు సక్రమంగా డ్రైవింగ్ లైసెన్సులు పొందాలని రాంగ్ పార్కింగ్, ఓవర్ లోడింగ్, రాష్ డ్రైవింగ్ పై పాటించవలసిన పోలీస్ నిబంధనలను సిఐ నారాయణరెడ్డి ఆటో డ్రైవర్లకు వివరించారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేసే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎక్కడైనా బహిరంగంగా ప్రదేశాలలో మద్యం సేవించిన ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచనలు చేశారు.

### శిథిలావస్థకు చేరిన మండల విద్యాశాఖ వారి కార్యాలయం పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం 87వ పరిధి వడ్లపూడి గ్రామంలో ఉన్న విద్యాశాఖాధికారి భవనాన్ని పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనాన్ని నిర్మించి చాలా ఏళ్ళు అయిందని ఈ భవనంలో



మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఇక్కడనుంచి పాటల పుస్తకాలు పంపిణీ చేస్తారని ఏ చిన్నపాటి వర్షం పడిన స్లాబ్ నుంచి వర్షపు నీరు ఈ మౌనం లోకి చేరి పుస్తకాలన్నీ తడిచిపోతున్నాయని, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి వీటి మరమ్మతులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, భవిత స్కూలు ఉపాధ్యాయులు, అంగన్వాడి యాజమాన్యం, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 15 లోపు పంట నమోదు చేసుకోవాలి



రాజుపాలెం,(శుభోదయం న్యూస్):పల్నాడు జిల్లా,రాజుపాలెం మండలంలోని మొక్కపాడు గ్రామములో పంట నమోదు పరిశీలనలో భాగంగా మండల వ్యవసాయధికారి పి. వెంకట నరసయ్య మాట్లాడుతూ పంటలను సాగు చేసే ప్రతీ రైతు తప్పక రైతు సేవా కేంద్రం సిబ్బంది వద్దకు వెళ్లి రైతు పండించే పంటల వివరాలను నమోదుచేసుకోవాలి. దీని వాళ్ళన రైతులకు పంటలభీమా పథకము, ప్రకృతి విపత్తులు వచ్చి పంట నష్టము జరిగినప్పుడు నష్టపరిహారం పొందవచ్చును, పండించిన పంట ఉత్పథకాలను ప్రభుత్వా కొనుగోలు కేంద్రాల ద్వారాఅమ్ముకొనవచ్చును, అన్నదాత సుఖీభవ పథకమును పొందవచ్చును. కావున రైతులందరు సెప్టెంబర్ 15 లోపు మీరు పండించే పంట వివరాలను నమోదుచేసుకోవాలని తెలిపారు. అదేవిదంగా మొక్కజొన్న పంటలో ప్రస్తుతం కత్తెర పురుగు ఎక్కువగా ఉందని, ఇది మొవ్వ ద్వారా కాండంలోకి ప్రవేచించి కాండన్ని తొలిచి వేయడం, ఆకులను తిని వేయడం, కండెలోకి వెళ్లి లోపల వున్నా లేత గింజలను తినడం వాళ్ళన పైరు పెరుగుదల తగ్గి దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు ఒక ఎకరాకు ఇమేమేక్టిన్ బెంజాయేట్ 250 మీ. లీ లేదా క్లోరంత్రానిలిప్రోల్ 60 మీ. లీ లేదా స్పైనోటరం 100 మీ. లీ లా మందులను మార్చి మార్చి ప్రతి 10 రోజులకు ఒక్కసారి మందు మొవ్వ సూడులలో పడేవిదంగా పిచికారీ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ దావుద్ అద్యుదయ రైతులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడి.. భద్రతా బలగాలు అప్రమత్తం

ఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని ఉధంపూర్‌లో తాజాగా జరిగిన ఉగ్రదాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇన్‌స్పెక్టర్ ఒకరు మృతిచెందారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం సీఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు జమ్ముకశ్మీర్ పోలీసులు డూడు ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఉగ్రవాదులు సీఆర్‌పీఎఫ్ సైనికులపై దాడి చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు అందుకు ధీటుగా సమాధానమిచ్చాయి. డూడూ ప్రాంతంలోని చీల్‌లో ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్ గురించి ఉధంపూర్ డీఐజీ రయీస్ మహ్మద్ భట్ మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ పోలీసుల జాయింట్ టీమ్‌పై జరిగిన ఉగ్రదాడిలో ఒక సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీరమరణం పొందారని, ఈ దాడిలో మరో సీఆర్‌పీఎఫ్ అధికారి గాయపడ్డారని తెలిపారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. కాగా ఇటీవలి కాలంలో జమ్మూ పరిధిలోని పీర్ పంజాల్‌లోని దక్షిణ ప్రాంతాలలో ఉగ్ర దాడులతోపాటు, ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయి. పీర్ పంజాల్‌లోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాదులు ఆశ్రయం పొందుతున్నారని పోలీసులు భావిస్తున్నారు.

## కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఒప్పుకుంది

### హమాస్ సానుకూలంగా స్పందించాలి: బ్లింకెన్

టెల్ అవీవ్: గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదలపై ఉన్న విభేదాలను తగ్గించే ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం తెలిపిందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తెలిపారు. ఇదేవిధమైన సానుకూలతతో స్పందించాలని ఆయన హమాస్‌ను కోరారు. హమాస్ సంస్థ పెడుతున్న షరతులపై మాత్రం ఆయన ఎటువంటి వ్యాఖ్యా చేయలేదు. అలాగే, గాజా గుండా వెళ్లే ప్రధాన రహదారిపై పెత్తనం తమకే ఉండాలని ఇజ్రాయెల్ చేస్తున్న డిమాండ్‌పైనా ఆయన స్పందించలేదు. గతేడాది అక్టోబర్ నుంచి హమాస్ చెరలో ఉన్న బందీలందరినీ విడుదల చేయడం, బదులుగా గాజా నుంచి ఇజ్రాయెల్ ఆర్మీ ఉపసంహరణ, ఇజ్రాయెల్‌లోని పాలస్తీనా ఖైదీల విడుదల వంటి కీలకాంశాలు మూడు దశల్లో అమలవుతాయి. బ్లింకెన్ సోమవారం టెల్‌అవీవ్‌లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో రెండున్నర గంటలపాటు విస్తృతస్థాయి చర్చలు జరిపారు. అనంతరం బ్లింకెన్ మీడియాతో మాట్లాడారు. యుద్ధం కారణంగా పడుతున్న కడగండ్ల నుంచి పాలస్తీనియన్లకు విముక్తిని, హమాస్ చెరలో మగ్గుతున్న బందీలకు స్వేచ్ఛను ప్రసాదించే కాల్పుల విరమణ ఒప్పందం ఖరారుకు ఇదే సరైన సమయమని వ్యాఖ్యానించారు. 'ఇది నిర్ణయాత్మకంగా వ్యవహరించేందుకు ఎంతో అనువైన సమయం. శాంతిని, సుస్థిరతను సాధించేందుకు బహుశా ఇదే చివరి అవకాశం కావచ్చు'అని వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియను పక్కదారి పట్టించేందుకు ఎవరూ ప్రయత్నించకుండా చూసుకోవడం కూడా అవసరమని ఇరాన్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. ఈ ఉద్రిక్తతలు మరిన్ని ప్రాంతాలకు వ్యాపిస్తే ఆ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. బ్లింకెన్ మంగళవారం కైరో చేరుకుంటారు. ఈజిప్ట్, అమెరికా తదితర దేశాల మధ్యవర్తిత్వంతో కైరోలో చర్చలు జరుగుతున్నాయి.

## అమెరికాలో 90 అడుగుల ఎత్తయిన హనుమంతుడు

ఢిల్లీ: అమెరికాలోని టెక్సాస్‌లోగల హనుమంతుని భక్తులు ఆనందంలో మునిగితేలుతున్నారు. ఇక్కడి హ్యూస్టన్‌లో తాజాగా 90 అడుగుల ఎత్తయిన హనుమంతుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భారీ విగ్రహం అమెరికాలోని మూడవ ఎత్తయిన విగ్రహంగా పేరు తెచ్చుకుంది. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనియన్' అని పేరు పెట్టారు. టెక్సాస్‌లోని షుగర్ ల్యాండ్ ప్రాంతంలోని అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వెనుక చినజీయర్ స్వామి సూచనలు, సలహాలు ఉన్నాయి. 'స్టాట్యూ ఆఫ్ యూనియన్' వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం ఈ విగ్రహం యునైటెడ్ స్టేట్స్‌లోని మూడవ అతి ఎత్తయిన విగ్రహం. అలాగే హనుమంతునికి సంబంధించిన 10 ఎత్తయిన విగ్రహాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా హెలికాప్టర్ నుంచి స్వామివారి విగ్రహంపై పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

## మరికొన్నాళ్లలో స్వీడన్ ఇస్లామిక్ దేశంగా మారనుంది!



స్వీడన్ స్థానిక పౌరుల సంఖ్య తగ్గుతోంది మరియు ముస్లిం శరణార్థుల సంఖ్య పెరుగుతోంది! స్టాక్‌హోమ్ (స్వీడన్) – స్వీడన్ స్థానికులు అమెరికా వంటి దేశాలకు వలస వెళుతుండగా, శరణార్థులకు స్వీడన్ ఇష్టమైన గమ్యస్థానంగా మారింది. స్వీడన్‌లో శరణార్థుల సంఖ్య 20 లక్షలకు మించి ఉంది, ఇది స్వీడన్ మొత్తం జనాభాలో ఐదవ వంతు, అంటే 20%. మరోవైపు, తమ దేశం విడిచి వెళ్లేందుకు స్వీడిష్ ప్రభుత్వం డబ్బు చెల్లిస్తోంది! దీంతో స్వీడన్‌లోని స్థానిక పౌరులు అమెరికా వంటి దేశాలకు వలస వెళ్తున్నారు. అయితే, స్వీడన్ జనాభా మాత్రం పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం ముస్లిం శరణార్థులు. కాబట్టి రాబోయే సంవత్సరాల్లో స్వీడన్ ఇస్లామిక్ దేశంగా మారడంలో ఆశ్చర్యం లేదు. పెరుగుతున్న శరణార్థుల జనాభాను నియంత్రించేందుకు స్వీడన్ ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించింది. సిరియా, సోమాలియా, ఇరాన్ మరియు ఇరాక్ వంటి ఇస్లామిక్ దేశాల నుండి పెద్ద సంఖ్యలో ముస్లింలు ఇక్కడ నివసిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో స్వీడన్‌లో అనేక హింసాత్మక సంఘటనలు జరిగాయి. గతేడాది కనీసం 348 కాల్పులు జరిగాయి. ఈ దాడిలో 52 మంది చనిపోయారు. ఇందుకు శరణార్థులే కారణమని చెబుతున్నారు. స్వీడన్ 1990ల నుండి శరణార్థులను స్వాగతిస్తోందిబీ అయితే 2022 అక్టోబరులో ఉల్ఫ్ క్రిస్టర్సన్ ప్రధానమంత్రి అయిన తర్వాత, అతను దేశ విధానాన్ని మార్చాడు. నేషనలిస్ట్ స్వీడన్ డెమొక్రాట్స్ పార్టీ కూడా ఆయనకు మద్దతు ఇస్తుంది. ఈ పార్టీ శరణార్థులకు వ్యతిరేకం. శరణార్థులు దేశ సంస్కృతికే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. దేశం విడిచి వెళ్లే వారికి 80 వేల రూపాయలు ఇవ్వనున్న స్వీడన్ ప్రభుత్వం! స్వీడన్ మంత్రి మరియా స్టీన్‌గార్డ్ చేసిన కొత్త ప్రతిపాదన ప్రకారం, స్వీడన్ సంస్కృతిని ఇష్టపడని లేదా అంగీకరించని వారు స్వీడన్‌ను విడిచిపెట్టవచ్చు. స్వీడన్ పౌరులు దేశం విడిచి వెళితే, ప్రభుత్వం వారికి 80 వేలు మరియు అద్దె ఇస్తుంది. ఈ డబ్బు దేశం విడిచి వెళ్లే ముందు ఒక్కసారి మాత్రమే ఇవ్వబడుతుంది. దేశం విడిచి వెళ్లే వారికి ఇచ్చే డబ్బును 80 వేల రూపాయల నుంచి 12 లక్షలకు పెంచాలనే ఆలోచన ఉందిబీ అయితే దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దేశం విడిచి వెళ్లే వారికి ఎక్కువ జీతం ఇస్తే స్వీడిష్ ప్రజలు ఇష్టపడరు' అనే సందేశం పంపుతుందని ప్రభుత్వం పేర్కొంది. ముస్లింల సంఖ్య పెరిగినప్పుడు ఇంకేమీ జరగదు, భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలు దీనిని అనుభవించాయి మరియు కొన్ని అనుభవించే స్థాయికి చేరుకున్నాయి. భారత్‌లో మళ్లీ ఇలాంటి పరిస్థితి ఎదురైంది!

## దేశపాత్రునిపాలెం సాయి నగర్ కాలనీలో తూతూ మంత్రంగా అక్రమ షెడ్లులు తొలగింపు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన దేశపాత్రునిపాలెం అక్రమ నిర్మాణ షెడ్లు సమాచారం మేరకు సిబ్బందిని పంపించిన కమిషనర్ తూతు మంత్రంగా తొలగిస్తున్నారు జీవీఎంసీ సిబ్బంది.ప్లానింగ్ సెక్రటరీకి ప్రభుత్వ నెలవారి జీతాలు సరిపోక ప్రభుత్వాన్ని తప్పు తోవ పట్టించి ఇష్టానుసారంగా వ్యవహారిస్తు. ముడుపులతో నిండిపోతున్న ప్లానింగ్ సెక్రటరీ కనీసం ఉద్యోగం మీద కూడా భయం లేకుండా కొనసాగుతూ. ప్లానింగ్ సెక్రటరీ కళ్ళముందే ఇంత అన్యాయం జరిగినా సరే పట్టించుకోలేని వైనంపై పత్రిక విలేఖరులు వివరణ అడిగిన తప్పించుకుంటూ కట్టు కథలు చెబుతున్నారు. ఈ అక్రమ్ షెడ్ లు వెనకాల రాజకీయం బలం ఉందని సమాచారం. కొంతమంది ప్రశ్నించిన వారికి తాయిలాలు ముట్టచెబుతూ ముందుకు సాగుతున్నారు. ప్లానింగ్ సెక్రటరీ మాత్రం అసలు నాకేం భయం లేదని నా ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తాం అని ప్లానింగ్ సెక్రటరీ దర్జా కనీసం ఉద్యోగం మీద కూడా శ్రద్ధ ఉందో లేదో గాని కబ్జా వెనకాల మాత్రం పూర్తిగా నిండుగా ప్రోత్సహిస్తూన. ప్లానింగ్ సెక్రటరీ హెూరాహెూరీగా నిర్మాణం జరుగుతున్న సరే కనీసం అధికారికి తెలియపరచడం కూడా లేదు. ఆపడం లేదు. ఎందుకంటే రావాల్సినవి వచ్చేసాయి. అందుకే పూర్తిగా భయం పోయింది. కొంతమంది పత్రిక సోదరులు వార్తలు రాసిన జీవీఎంసీ కమిషనర్ కుర్చీ దిగలేని వైనం చోటుచేసుకుంది. ఈ విషయం పై కమిషనర్ కూడా పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలకు దారితీస్తోంది. దేశపాత్రునిపాలెంలోపరవాడ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో సాయినగర్ కాలనిని ఆనుకోని సర్వేనెంబర్ 98/12 లో నాలుగు షెడ్ల నిర్మాణాలు. జరిగాయి. పత్రికలో కథనాలు వచ్చిన సరే ప్లానింగ్ సెక్రటరీ జీవీఎంసీ సిబ్బంది తూతూ మంత్రంగా తొలగింపు చేశారు. అసలు దీని వెనకాల కథేంటి వీటికి ఈ నిర్మాణాలకు అనుతులు కూడా లేవు. పైగా ఇది ప్రభుత్వ భూమిగా వెబ్ బ్యాండ్లో చూపిస్తుంది. రెవెన్యూ అధికారులు ఎందుకు ముందుకు రావడం లేదని ఆలోచన పడ్డారు ప్రజలు. ప్లానింగ్ సెక్రటరీ పై రెవెన్యూ వారిపై తక్షణమే విచారణ జరిపించి విధుల్లోంచి తొలగించాలని ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి.



## లేడీ సింగం చేతిలో కోల్‌కతా వైద్యురాలి అత్యాచారం కేసు.. ఇదే ఆమె ట్రాక్ రికార్డ్

ఢిల్లీ: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేశారు. బాధితురాలి పోస్ట్ మార్టం రిపోర్ట్‌లోని విషయాలు చూసి అందరూ ఉలిక్కిపడ్డారు. ఆమెను ఎంత దారుణంగా హింసించి చంపారో అందరికీ అర్థమైంది. ఈ హత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సీబీఐ ఇన్వెస్టింగేషన్ కొనసాగుతోంది. అయితే ఈ కేసులను లేడీ సింగంగా పేరున్న సీమా పహుజా చేతికి అప్పగించారు.

సీమా పహుజా ఎవరు?

ఈ కేసులో సీబీఐ ఎలాంటి విషయాలు బయటకు తీస్తుందో దేశం మ్నొత్తం ఎదురుచూస్తోంది. 30 మంది సభ్యుల బృందంలో సీబీఐ అధికారులు, సీఎఫ్ఎస్ఎల్ నిపుణులు ఉన్నారు. ఈ టీమ్‌కు జార?ండ్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సంపత్ నెహ్రా నాయకత్వం వహిస్తున్నారు. ఈ బృందం సాక్ష్యాలను కనుగొనడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. చాలా కేసులను ఛేదించిన అనుభవం ఉంది. అయితే ఈ అధికారుల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు సీమా పహుజా. సీబీఐ ఏఎస్పీ సీమా పహుజా ఈ కేసులో ఉందనడంతో ఈ కేసుపై మరింత ఆసక్తి పెరిగింది. 1993లో దిల్లీ పోలీస్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రిక్రూట్ అయ్యారు సీమా పహుజా. దిల్లీ పోలీసు ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నాక.. సీబీఐలోని అవినీతి నిరోధఖ శాక స్పెషల్ క్రైమ్ యూనిట్‌లో చాలా కాలం పని చేశారు. ఐదేళ్లకు ఇన్‌స్పెక్టర్‌గా పదొన్నతి సంపాదించారు. ఈ సమయంలో ఆమె కీలకమైన కేసులను ఛేదించారు. ఆమె ఇన్వెస్టిగేషన్స్ స్కిల్స్ చూసి పై అధికారులు మెచ్చుకునేవారు. తర్వాత 2013లో డీఎస్పీగా పదోన్నతి ఇచ్చారు.

డైనమిక్ ఆఫీసర్


డీఎస్పీ అయిన తరువాత మానవ అక్రమ రవాణా, మతమార్పిడి, హత్యలు, బాలికలపై నేరాలకు సంబంధించిన అనే కేసులపై లోతుగా ఇన్వెస్టిగేషన్ చేశారు. నిందితులకు శిక్షపడే విధంగా సాక్ష్యాలు సంపాదించారు. సిమ్లాలోని కోథాయ్‌లోని గుడియాపై అత్యాచారం హత్య కేసును ఛేదించినందుకు సీమా పహుజా వార్తల్లోకి ఎక్కారు. ఈ కేసు దర్యాప్తును అత్యుత్తమ దర్యాప్తుగా పరిగణిస్తారు. ఓ లవ్ జిహాద్ కేసును కూడా ఆమె పట్టుకున్నారు. అంతేకాదు దేశం మ్నొత్తం ఉలిక్కిపడేలా చేసిన హత్రాస్ గ్యాంగ్ రేప్ కేసును కూడా సీమా డీల్ చేశారు. ఇలా ఆమె చాలా చోట్ల పని చేసి డైనమిక్ ఆఫీసర్‌గా పేరు తెచ్చుకున్నారు.

ఎన్నో అవార్డులు

హరిద్వార్‌లో జరిగిన జంట హత్యల కేసును ఛేదించినందునూ..దుకుగా సీమా .. సీమాపహుజాకు 2007లో మొదటి గోల్డ్ మెడల్ బెస్ట్ ఇన్వెస్టిగేను షన్ అవార్డుఅందుకున్నారు. 2014లో ఆగస్ట్ 15న ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. 2018 కేంద్ర హెూం మంత్రి ఎక్సలెన్స్ ఇన్వెస్టిగేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఇలా ఆమె సర్వీస్‌లో చాలా అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం కోల్‌కతా వైద్యురాలి అత్యాచారం కేసును సీమా పహుజా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆమె ట్రాక్ రికార్డులో క్లిష్టమైన కేసులను ఛేదించిన అధికారిగా గుర్తింపు ఉంది.



## హడలెత్తిస్తున్న మంకీపాక్స్




మధ్య ఆఫ్రికా దేశం డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎంపాక్స్ కేసులు, మరణాల సంఖ్య పెరుగుతోందని ఆ దేశ ఆరోగ్య మంత్రి శామ్యూల్–రోజర్ కంబా తెలిపారు. కేసులు పెరగుతున్న క్రమంలో అమెరికా, జపాన్ నుంచి వచ్చే వ్యాక్సిన్ల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. 'మేము ఖండాంతర అత్యవసర పరిస్థితి గురించి మాట్లాడుతున్నాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను ఎదుర్కోవడానికి టీకా కార్యక్రమాలను వేగవంతం చేయాలని ప్రభావిత దేశాలకు పిలుపునిచ్చింది" అని అన్నారు. స్వల్ప వ్యవధిలో పెరుగుతున్న కేసులుపై కాంగో ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు.. కేసులు పెరుగుతున్న కాంగోకు 50 వేల టీకాలు పంపిస్తామని అమెరికా హామీ ఇచ్చింది. మరోదేశం జపాన్ కూడా 35 లక్షల టీకా డోసును కాంగో పంపిస్తామని పేర్కొంది. అయితే జపాన్ ప్రధానంగా ఈ టీకాలను చిన్నపిల్లలకు అందిస్తామని వెల్లడించినట్లు అధికారులు పేర్కొన్నారు. "35 లక్షల పిల్లలతో సహా 40 లక్షల మందికి టీకాలు వేయించాలని కాంగో యోచిస్తున్నాం. వచ్చే వారం నాటికి మేము పొందగలమని ఆశిస్తున్నాం. వ్యాక్సిన్ మా సమస్యలకు పరిష్కారం చూపుతుంది. మా వ్యూహాత్మక టీకా ప్రణాళిక సిద్ధంగా ఉంది. మేము వ్యాక్సిన్‌ల కోసం ఎదురు చూస్తున్నాము" అని కంబా తెలిపారు.

కేంద్రం అలెర్ట్:

ఎంపాక్స్‌పై భారత్ అప్రమత్తమైంది. ఎమర్జెన్సీ వార్డులను సిద్ధం చేయడం, విమానాశ్రయాల్లో తనిఖీలు చేయడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. దద్దుర్లు ఉన్న రోగులను గుర్తించి ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆసుపత్రులను ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా ఢిల్లీలోని మూడు నోడల్ ఆసుపత్రులు సఫ్దర్‌జంగ్, లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజ్,రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ ఎంపిక చేసింది. అనుమానిత రోగులపై ఆర్‌టీ పీసీఆర్ టెస్ట్ చేసి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. విమానాశ్రయాలను కూడా అప్రమత్తం చేసింది.

ఎంపాక్స్ లక్షణాలు..

జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, అలసట, వాపుతో పాటు చీము నిండిన పొక్కులు ఎంపాక్స్ వైరస్ సోకిన వ్యక్తుల్లో సాధారణ లక్షణాలుగా కనిపిస్తాయి. ఈ పొక్కులు ముఖంపై మొదలై క్రమంగా శరీరమంతా విస్తరిస్తున్నాయి. సాధారణంగా ఈ పరిస్థితి రెండు నుంచి నాలుగు వారాలు ఉంటుంది. ఏ చికిత్స తీసుకోకున్నా అది తగ్గిపోతుంది కానీ.. ఆ తర్వాత దాని వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో అది ఏకంగా మరణానికీ దారితీస్తుండటం ఆందోళన కలిగించే అంశం. మరీ ముఖ్యంగా రోగనిరోధకశక్తి తక్కువ ఉండేవాళ్లు, అప్పటికే కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైరస్ బారిన పడితే కోలుకోవడం కష్టంగా మారుతోందని వైద్యులు పేర్కొంటున్నారు. మంకీపాక్స్‌ను ఎంపాక్స్ అని కూడా అంటారు. 1958లో కోతులలో పాక్స్ లాంటి వ్యాధి వ్యాప్తి చెందినప్పుడు దీనిని తొలిసారిగా గుర్తించారు. ఇటీవలి మధ్య, పశ్చిమ ఆఫ్రికాలో సోకిన జంతువులతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్న వ్యక్తులలో ఎంపాక్స్ కేసులు వెలుగులోకి వచ్చాయి.